# హేయమైన చర్య

## ప్రపంచ దేశాల ఖండన..



ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్

సంతాపం ప్రకటించిన జేడీ వాన్స్ దంపతులు, వివిధ దేశాధినేతలు

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం

2


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - గురువారం 24 ఏప్రిల్ 2025 | సంపుటి:9 | సంచిక:118 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA| HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |




# భారత్ తలొగ్గదు

## పహల్గాం మృతులకు అంతిమ నివాళులర్పించిన అమిత్ షా

ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. 'భారమైన హృదయంతో పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు.

ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాక్ పౌరులకు భారత్‌లో

# ప్రవేశం లేదు



### పహల్గాం ఉగ్రదాడి వెనుక దాయాది దేశ హస్తం

ఆ దేశ పర్యాటకులు, ప్రత్యేక వీసాదారులు 48 గంటల్లో వెళ్లిపోవాలని తాఖీదు

భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ నిర్ణయాలను వెల్లడించిన విక్రమ్ మిస్రీ

ఢిల్లీ, ఏప్రిల్ 23: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. దాడి నేపథ్యంలో ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీలో

...మిగతా 2లో

## సర్జికల్ స్ట్రైకా? మరోటా?

2

ప్రతీకార చర్య.. భారత్ స్పందనపై అంచనాలు.. ఊహాగానాలు

# ఉగ్ర ఘాతుకంపై కశ్మీరీల తీవ్ర నిరసన

## జమ్మూకశ్మీర్ స్వచ్ఛంద బంద్

## పాల్గొన్న రాజకీయ పార్టీలు, నాయకులు




జమ్మూకశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాం ఉగ్రదాడిపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్

...మిగతా 2లో

# ఊపిరి బిగబట్టి బిక్కుబిక్కుమంటున్నం

## శ్రీనగర్ హోటల్‌లో చిక్కుకు పోయిన 80 మంది తెలంగాణ వారి ఆవేదన

### తమను హైదరాబాద్‌కు చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వీడియో విడుదల

హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు శ్రీనగర్‌లో చిక్కుకుపోయారు. పహల్గాం సమీపంలో ఉగ్రదాడి జరిగిన కారణంగా తాము బస చేస్తున్న హోటల్ నుంచి బయటకు రాలేకపోతున్నామని, తీవ్ర భయాందోళనతో ఉన్నామని వారు

...మిగతా 2లో

# హీరోచితుడు


పర్యాటకులను రక్షించే యత్నంలో ఉగ్రవాదులపై తిరగబడ్డ హార్స్ రైడర్ అదిల్ హుస్సేన్ షా



2

# దీటుగా జవాబిస్తం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్





జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్పే కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని..ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

# 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

ఒంగోలు: తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు(%ష్ట్రఅఎతీఎఎ%) తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.



**దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం**

''నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్ల మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం. వీరయ్య చౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

**సమాచారం తెలిస్తే.. సమాచారం ఇవ్వండి**

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

...మిగతా 2లో

# సీఎం పర్యటనలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 26న ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటిస్తున్నందున ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని రాష్ట వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నిమ్మా డ క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం మత్స్యకార భరోసా పథ కాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నందున నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ చిన్న విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించేందుకు వీల్లేదన్నారు. సభా వేదిక వద్ద జనం గుమిగూడకుండా చర్యలు తీసుకోవా లని, భద్రతా బలగాలు అణువణువూ గాలించి ఏ చిన్న అనుమానం వచ్చినా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సీఎం పర్య టనకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రొటోకాల్ నిబంధన లను పాటిస్తూ జిల్లా ప్రజా ప్రతినిధులను పోలీసులు సభా ప్రాంగణంలో రిసీవ్ చేసుకోవాలని సూచించారు.



# పదవ తరగతి ఫలితాలలో కర్నూలు

## శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

కర్నూలు ఏప్రిల్ 23మనం న్యూస్: 2024-2025 విద్యాసంవత్సరమునకు గాను వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కర్నూలు జిల్లాలోనే కర్నూలు-9 బ్రాంచ్ విద్యార్థిని పి. గీతిక 597/600 హాల్‌టికెట్ నెం. 2521100095 గెట్ మొదటి స్థానంగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం సురేష్ మాట్లాడుతూ మా విద్యార్థిని పి గీతక జిల్లాలోనే మొదటి స్థానంలో రావడం మాంకందరికి సంతోషకరం. అంతేకాక 591/600, 589, 581 2 500 24 ధీఢవిద్యార్థులు సాధించారని ఏజీఎం సురేష్ తెలిపారు. ఇంతటి అద్భుతాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరిక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. వేపదేశ్వర్లు. కో ఆర్డినేటర్ రమణయ్య, (ప్రిన్సిపల్ అన్నపూర్ణమ్మ, అకాడమిక్ ఓ.న్ నేత లోకేశ్వరరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రదాడి ఘోరం

- పహల్గాం ఉగ్రదాడి ఘోరం
- టీడీపీ, జనసేన, బీజేపీ, ప్రజా సంఘాల భారీ ర్యాలీ
- ప్రతి ఒక్కరూ ఖండించాలి: ఎమ్మెల్యే అదితి



విజయనగరం: అమాయక పౌరులపై ముష్కరులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని, ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, స్వచ్ఛంద

...మిగతా 2లో

# నేడు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైఎస్ జగన్ భేటీ

తాడేపల్లి: వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమం?త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలలో భాగంగా రేపు తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర

...మిగతా 2లో




# టీడీపీ బలోపేతానికి పనిచేయండి

**సాలూరు:** టీడీపీ బలో పేతం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలన్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే సహించే ప్రశక్తేలేదని తెలిపారు. బుధవారం మండలంలో ఎరగడవలస సమీపంలో ఓ తోటలో 29 పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ,పంచాయతీ, మండల స్థాయి కమిటీలు వేయాలని కోరారు. కార్యక్రమం లో టీడీపీ మండలాధ్యక్షుడు ఆముదాల పరమేష్, అక్కేన తిరుపతిరావు, బసవయ్య, మత్స శ్యాం, మరిపి సింహాచలం, డొంక అన్నపూర్ణ, అప్పికొండ రమాదేవి పాల్గొన్నారు.

**ఫిర్యాదులపై స్పందించండి**

ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, అధికారులు సమన్వయంలో పని చేయలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె ప్రగతి, హరిత హారం, నీటి సరఫరా, పింఛన్లు, గహనిర్మాణం, విద్యుత్, పాఠశాలలు ఆధునీకరణ పై దష్టి పెట్టాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో పార్వతీ, తహసీల్దార్ రమణ పాల్గొన్నారు.

# 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

**నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం**

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

**పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..**

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం'' అని చంద్రబాబు స్పష్టం చేశారు.



**నేడు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైఎస్ జగన్ భేటీ**

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ నేతలతో భేటీ కానున్నారు.

ఈ సమావేశానికి ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలను ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరు కానున్నారు.

# పహల్గాం ఉగ్రదాడి ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలు ముక్త కంఠంతో నినదించాయి. పహల్గాంలో ఉగ్రదాడిపై ఆందోళన వ్యక్తం చేస్తూ కోట జంక్షన్ నుంచి బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ డీసీసీబీ, మూడులాంతర్లు, పైడిమాంబ ఆలయం, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరీ ఆలయం వరకూ సాగింది. ర్యాలీని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేశ్వర్మ ప్రారంభించారు. అనంతరం కోట జంక్షన్‌లో మాట్లాడారు. ఇది దారుణమైన సంఘటనగా పేర్కొన్నారు. త్వరలో అమరనాథ్ యాత్ర ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉగ్రవాదులు ప్రజలను భయకంపితులు చేయడానికే ఈ విధమైన దాడులకు తెగబడ్డారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, గంటా రవి, బీజేపీ నాయకులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, లక్ష్మీనరసింహం, ఇమంది సుధీర్, దళిత సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంఘాల నాయకులు, ఏబీవీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హేయమైన చర్య

**కశ్మీర్, ఏప్రిల్ 23:** ఉగ్రమూక పాల్పడిన అనాగరిక చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ దీనిని హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయకులైన పౌరులపై దాడులు ఆమోదయోగ్యం కాదన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ఈ ఘటనపై స్పందిస్తూ.. పహల్గామ్లో జరిగిన విధ్వంసకర ఉగ్రవాద దాడి బాధితులకు సంతాపం తెలియజేశారు.

ఉగ్రదాడి దిగ్భ్రాంతి కలిగించింది. ఇది అమానవీయ చర్య. బాధితులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. అన్నిరకాల ఉగ్రవాదాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. - చైనా రాయబారి జు ఫీహాంగ్ భారత ప్రభుత్వానికి, ప్రజలకు, బాధితుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో శ్రీలంక.. భారత్‌కు ఎప్పుడూ తోడుగా ఉంటుంది - శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ

ఈ నేరపూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా భద్రత, స్థిరత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో జరిగే అన్నిరకాల ఉగ్రవాద చర్యలను ఖండిస్తున్నాం'' - యూఏఈ విదేశాంగ మంత్రిత్వ శాఖ

దారుణమైన ఉగ్రదాడిలో డజన్ల కొద్దీ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. - ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్

దాడిని ఖండిస్తున్నాం. ఇందులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈయూ ఎప్పటికీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుంది. - ఈయూ విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి కాజా కల్లాస్‌దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్ భారత్ తో కలిసి పనిచేస్తుంది'' - ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇటువంటి అమానవీయ చర్యలు బాధాకరం. బాధిత కుటుంబాలకు, భారత్ కు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం - ఇటలీ ప్రధాని జార్జియా మెలోని

భయంకరమైన ఉగ్రవాద దాడి.. బాధితుల దృశ్యాలు కలిచివేస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో మాల్దీవుల ప్రభుత్వం స్థిరంగా ఉంది. ఈ క్లిష్ట సమయంలో భారత్‌కుమద్దతుగా ఉంటాం. - మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు

అమాయక ప్రజల మరణం తీవ్రంగా కలిచివేసింది. ఈ కష్ట సమయంలో జర్మనీ భారత్ వెంట ఉంటుంది.

## హాట్ సమ్మర్ హెచ్చరికల బేఖాతర్?

పహల్గాం ఉగ్రదాడి కదలికలను ముందే కనిపెట్టి హెచ్చరికలు జారీ చేసినా.. అరికట్టడంలో అధికారులు విఫలం అయ్యారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మార్చి 10వ తేదీన కేంద్ర హోం సెక్రటరీ గోవింద్ మోహన్ అధ్యక్షతన జమ్మూలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష జరిగింది. నెల కూడా గడవకముందే.. కేంద్ర హోం మంత్రి స్వయంగా ఏప్రిల్ 6వ తేదీన జమ్మూకశ్మీర్ యూనిఫైడ్ కమాండ్ తో సమావేశం అయ్యారు.

# సర్జికల్ స్ట్రైకా? మరోటా?

2016లో ఉరి ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆ ఏడాది అక్టోబర్‌లో పాకిస్తాన్ సరిహద్దు వెంట ఉన్న ఉగ్రవాద శిబిరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్ జరిపిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడిపై కూడా భారత్ ఇదే రీతిలో బదులిస్తుందని అంచనా. అది కూడా ఎప్పుడో కాకుండా నేడో,రేపో ఈ ఆకస్మిక దాడులు జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమంటున్నారు పరిశీలకులు. సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ తన పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని హుటాహుటిన ఢిల్లీకి చేరుకున్నారు. విమానాం దిగీదిగగానే విమానాశ్రయం వద్దే జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యాయి. ఆ వెంటనే భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో కూడా మోడీ సమావేశమై దాదాపు రెండున్నర గంటలు చర్చలు జరిపారు. అయితే, దీని వివరాలేవీ బయటకు వెల్లడించలేదు. గుంభనంగా జరుగుతున్న ఈ భేటీలు, సమీక్షలన్నీ పాక్‌పైనా, అక్కడి ఉగ్రతండాలపైనా ఆకస్మిక దాడులపై చర్చించాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఉగ్రదాడులకు బలైన వారికి నివాళులర్పించిన సీసీఎస్ ఎలాంటి సీరియస్ ప్రకటనా చేయకపోవడం.. కశ్మీర్‌లో మృతులకు శ్రద్ధాంజలి ఘటించిన కేంద్ర మంత్రి అమిత్ షా 'ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు' అన్న ప్రకటన, '..ధీటుగా జవాబిస్తుం' అన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనలు దీనినే సూచిస్తున్నాయని పలువురు చెప్పుకుంటున్నారు. ఇక సోషల్ మీడియాలో అయితే చెప్పనే అవసరం లేదు. మరోసారి సర్జికల్ స్ట్రైక్ జరిగిపోయినంత హడావుడి చేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సర్జికల్ స్ట్రైక్ జరుగుతుందా? లేక మరో రూపంలో ప్రతిచర్య ఉంటుందా? అన్నది ఆసక్తికరమైన అంశంగా ఉంది.

# సాగునీటి కల సాకారం

- **శివారు ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం**
- **జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**
- **వంశధార ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని ఆదేశం**



**శ్రీకాకుళం:** ఉత్తరాంధ్రలో సాగునీటి భవితవ్యాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని, సాగునీటి కల సాకారం చేస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి శివారుభూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నేరడి సైడ్‌వీయర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హిరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా.. భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి అసంతప్తి వ్యక్తం చేశారు. పనులను ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు నెమ్మదిగా సాగుతుండటంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్టా ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టీఎంసీల నీరు హిరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చని.. ఇది కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు. గొట్టాబ్యారేజీ అప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు.

**అధికారులు మాట్లాడుతూ..**

'రూ. 145కోట్ల విలువైన పనుల్లో రూ.22కోట్ల పనులు పూర్తయ్యాయి. బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2480 క్యూసెక్కులు అయినా, ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోంది. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునికీకరించాల్సిన అవసరం ఉంద'ని తెలిపారు.

**వంశధార ప్రాజెక్టుపై ప్రత్యేక దష్టి..**

'వంశధార ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కషి చేస్తున్నాం. హిరమండలం రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యానికి నింపేందుకు చర్యలు తీసుకుంటాం. గొట్టాబ్యారేజీ ఆధునికీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం. మదన గోపాలసాగరం, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేస్తాం. వంశధార-నాగావళి నదుల అనుసంధాన పనులను వేగవంతం చేస్తాం. జిల్లాలో నేరడి బ్యారేజీ అంశం... అంతరాష్ట్ర జలవివాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తూనే.. ఎత్తిపోతల పథకాల ద్వారా ప్రాజెక్టులో నీటిని పుష్కలంగా నీటిని నింపే ఏర్పాట్లు చేపడుతున్నామ'ని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

**షట్టర్ల కుంభకోణంపై చర్చ**

వంశధార కాలువల షట్టర్ల కుంభకోణంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోర్టు అనుమతి పొంది వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు సాగునీరు అందుతుందని.. ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు జరుగుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వివరించారు.

నాగావళి - వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామిక వాడకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కోరారు. కళింగపట్నం, అంబల్లవలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తిచేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మంత్రిని కోరారు. సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ రామ్‌గోపాల్, డీఆర్వో వెంకటేశ్వరరావు, జిల్లా జలవనరుల శాఖ ఈఈ పి సుధాకరరావు, వంశధార ప్రాజెక్టు ఎస్ఈ తిరుపతిరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్ర ఘాతుకంపై కశ్మీరీల తీవ్ర నిరసన

(మొదటి పేజీ తరువాయి)

డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్ చౌక్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టింది. దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారు కాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ అగా సయ్యద్ రుహుల్లా మెహ్దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు.

**ఆర్టికల్ 370 రద్దు తర్వాత బంద్ జరగడం ఇదే ప్రథమం..**

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.''ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం'' అని హజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు.ఉత్తర కశ్మీర్లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్ర చర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదే విధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు. రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు.

# హీరో చితుడు

పహల్గాం ప్రాంతంలో జరిగిన దాడి సందర్భంగా ఉగ్రవాదుల బుల్లెట్ల నుంచి తమను తాము, తమ కుటుంబాలను రక్షించుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రయత్నించారు. ఆ భయానక పరిస్థితిని చూసిన హార్స్ రైడర్ సయీద్ అదిల్ హుస్సేన్ షా హీరోచిత పోరాటం చేశాడు. ఉగ్రవాదులు పర్యటకులపై దాడికి దిగడాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. వారినుంచి తుపాకీ లాక్కొనేందుకు ప్రయత్నించే క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు బలయ్యాడు. పహల్గాం నుంచి మూడు వేల అడుగుల ఎత్తులో ఉన్న టులియన్ సరస్సుకు వెళ్లాలంటే బైసరన్ పచ్చిక బయళ్ల మీదుగా నడక, గుర్రపుస్వారీ తప్ప మరో రవాణా సదుపాయం లేదు. పర్యటకులను కార్ పార్కింగ్ ప్రాంతం నుంచి బైసరన్ పచ్చిక బయళ్ల వద్దకు అదిల్ హుస్సేన్ షా గుర్రం మీద తీసుకువెళ్లిన సమయంలోనే ఈ కాల్పులకు తెగబడ్డ టెర్రరిస్టులపై ఈయన దాడి చేశాడు.

## ఊపిరి బిగబట్టి బిక్కుబిక్కుమంటున్నం



(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. తమను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి.. వారు వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. భాదితులు, వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్, వరంగల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన సుమారు 80 మంది పర్యాటకులు, జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లారు. వీరిలో హైదరాబాద్ నుంచి 20 మంది, వరంగల్ నుంచి 10 మంది, మహబూబ్ నగర్ నుంచి 15 మంది, సంగారెడ్డి జిల్లాకు చెందిన 10 మంది ఉన్నట్లు సమాచారం. మెదక్ పట్టణానికి చెందిన రెండు కుటుంబాలు కూడా వీరిలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా శ్రీనగర్‌లోని ఒక హోటల్‌లో బస చేస్తున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి ఘటనతో నెలకొన్న భద్రతా పరిస్థితుల కారణంగా వీరంతా హోటల్‌కే పరిమితమయ్యారని చెప్తున్నారు. తామున్న ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొని ఉందన్నారు. దాడి కారణంగా.. ఇక్కడి హోటల్‌లో చిక్కుకుపోయామని పర్యాటకులు ఓ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో వారు తమను వీలైనంత త్వరగా, సురక్షితంగా హైదరాబాద్‌కు తరలించాలని కోరుతున్నారు.

## పాక్ పౌరులకు భారత్‌లో ప్రవేశం లేదు

(మొదటి పేజీ తరువాయి)

పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఘాతుకం వెనుక పాక్ హస్తం ఉందని పేర్కొన్న కేంద్రం, పాకిస్థాన్ పర్యాటకులతో పాటు ప్రత్యేక వీసాదారులు 48 గంటల్లో భారత్‌ను వీడాలని ఆదేశించింది. భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీలో తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. పాక్ పౌరుల్ని భారత్లోకి అనుమతించ రాదని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాయబార కార్యాలయాల సిబ్బందిని 55 నుంచి 30కి తగ్గించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. అటారీ- వాఘా చెక్ పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్లు చెప్పిన కేంద్రం.. పాకిస్థాన్ తో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిందన్నారు. ప్రత్యేక వీసాలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సరిహద్దు దాటిన వారు మే 1లోగా వెళ్లిపోవాలని మిస్రీ ప్రకటించారు.

# రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో క్రీడల అభివృద్ధి

- శాప్ ఆధ్వర్యంలో అత్యుత్తమ క్రీడాసౌకర్యాలు -మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం -ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు
- తిరుపతిని క్రీడాహబ్గా తీర్చిదిద్దడమే లక్ష్యం -శాప్ చైర్మన్ రవినాయుడు
- రెండు నెలల్లో రూపురేఖలు మారిన స్పోర్ట్స్ కాంప్లెక్స్
- అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలు -కలెక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి, ఏప్రిల్ 23 మనం న్యూస్ :** రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో శాప్ ఆధ్వర్యంలో క్రీడాసదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర క్రీడాశాఖామంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాజాగా తిరుపతి ఎస్వీ ఆరట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీశ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్లో ఏపీ స్పోరట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన అత్యాధునికీకరణ పనులను ముఖ్యఅతిధిలుగా హాజరైన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శాప్ ఛైర్మన్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పోరట్స్ కాంప్లెక్స్లో అత్యాధునికరించిన ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం, రైఫిల్ షూటింగ్ రేంజ్, మేజర్ ధ్యాన్చంద్ విగ్రహావిష్కరణ, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ స్పోరట్స్ ఎరీనా, పికిల్బాల్, వాలీబాల్, బాస్కెట్బాల్, విద్యుత్ లైటింగ్ అధునికీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ శాప్ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, సీఎస్ఆర్ నిధులు రూ.4కోట్లతో శ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులను కల్పించడంతోపాటు పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశానికి ఆదర్శవంతంగా హైదరాబాద్లో ఆనాడే అత్యుత్తమ క్రీడాసదుపాయాలను సీఎం చంద్రబాబునాయుడు నెలకోల్పారన్నారు. క్రీడాకారులకు మేలు చేయడంతోపాటు వారికి గౌరవాన్ని కిరీటంగా అందజేయాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.120కోట్లు కాజేసిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 16,400 పోస్టులకు మెగా డీఎస్సీని విడుదల చేయడంతోపాటు స్పోరట్స్ కోటా కింద 3శాతం అమలు చేస్తూ క్రీడాకారులకు 450కి పైగా ఉద్యోగాలు కల్పించనున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాజధాని అమరావతిలో వెయ్యి ఎకరాల్లో త్వరలోనే స్పోరట్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, దానికి సంబంధించి మంత్రివర్యులు నారాయణ కూడా కసరత్తు చేస్తున్నారన్నారు. టీటీడీ నిధుల దుర్వినియోగంపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, వైసీపీ నేతల్లా కరపత్రాల పేరుతో శ్రీవేంకటేశ్వరుని నిధులను మేమేమీ కాజేయలేదని హెచ్చరించారు. క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, క్రీడాకారులకు ముందస్తుగానే ఆర్థిక ప్రోత్సాహకాలు, రవాణా భత్యాలు అందజేస్తున్నామన్నారు.

**కూటమితో క్రీడలకు పూర్వవైభవం..**

కూటమి ప్రభుత్వంతో క్రీడలకు పూర్వవైభవం చేకూరుతోందని, తిరుపతి వేదికగా క్రీడాసదుపాయాలను నెలకోల్పడం సంతోషదాయకమని ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు వివరించారు. ముఖ్యంగా రాయలసీమ పట్టుకొమ్మ తిరుపతిలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న క్రీడాశాఖామంత్రి, శాప్ ఛైర్మన్ల కృషి విశేషమన్నారు. ఇటీవల స్పోరట్స్ రిజర్వేషన్ 3శాతాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడం పట్ల క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ల సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**సమర్థవంతంగా క్రీడల అభివృద్ధి..**

తిరుపతిలో సమర్థవంతంగా క్రీడలను అభివృద్ధి చేయంతోపాటు క్రీడాహబ్గా తీర్చిదిద్దేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రతినబూనారు. 2002 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని హైదరాబాద్ గచ్చిబౌలిలో ఒలింపిక్ స్థాయి ప్రమాణాలతో సీఎం చంద్రబాబు నాయుడు ఆనాడే క్రీడాసౌకర్యాలు కల్పించారన్నారు. దాని ఫలితంగానే ఈనాడు అనేకమంది క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించి అకాడమీలను సైతం స్థాపించారన్నారు. ఆనాడే ప్రతీ నియోజకవర్గానికి క్రీడావికాస కేంద్రాలు ఉండాలని నిర్ణయించి నిర్మాణాలు చేపట్టారన్నారు. అకాడమీలను సైతం నెలకోల్పి ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేశారన్నారు. అప్పట్లోనే టీటీడీ సహకారంతో తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్సులో అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తిరుపతిలో ఏడు యూనివర్సిటీల నుంచి క్రీడాకారులు రాణిస్తున్నారని, వారికి ప్రయోజనకరంగా అత్యుత్తమ క్రీడాసదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా స్పోరట్స్ కాంప్లెక్సును అత్యాధునికరించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడలకు గ్రహణం పట్టిందని, క్రీడానిధులను సైతం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. క్రీడాప్రోత్సాహకాలను భారీగా పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదైతే అందులో క్రీడాశాఖామంత్రి కృషి కీలకమన్నారు. తిరుపతి నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే గొల్లవానిగుంటలోని 34 ఎకరాల్లో క్రీడాభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నామన్నారు.

**క్రీడాకారుల అభివృద్ధికి పెద్దపీట..**

క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాసదుపాయాలను కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వివరించారు. తిరుపతిలో ఇప్పటివరకూ రూ.6కోట్లతో క్రీడాభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రెండు నెలల క్రితమే స్మార్ట్ సిటీ నిధులతో మల్టీపర్పస్ ఇంటిగ్రేటెడ్ ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించామన్నారు. 800 మందికి పైగా క్రీడాకారులకు శ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్న పికిల్బాల్ క్రీడను రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతిలో ఏర్పాటు చేశామన్నారు. అతిత్వరలోనే గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

**టీటీడీ కృషి చేస్తుంది..**

సమాజానికి ఉపయోగపడే ప్రతీ అంశంలోనూ టీటీడీ సహకరిస్తుందని, శ్రీశ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్సుకు టీటీడీ రూ.కోటి నిధులను కేటాయించడమే దీనికి ఉదాహరణని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు పనబాల లక్ష్మి అన్నారు. యువనాయకుడిగా ఎదుగుతున్న రవినాయుడు శాప్ ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టాక తిరుపతి క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పట్టుదలతో టీటీడీ నుంచి శ్రీశ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి నిధులను కేటాయించుకున్నారన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా పలువురు క్రీడాకారులకు క్రీడాసామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిధులకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతించగా వేదమంత్రోచ్చరణల మధ్య అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నర్సింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్లు ఆర్సి మునికృష్ణ, ముద్ర నారాయణ, తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఏపీయుఎఫ్డీసీ డైరెక్టర్ వూకా విజయ్కుమార్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జేబీ శ్రీనివాస్, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్, ప్రణీత్ పెనుమాడు, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, గుణశేఖర్ రాయల్, బీజేపీ నాయకులు వరప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు హేమంత్ రాయల్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, గోపీ, లోకేష్ రాయల్, మధుసూదన్, కార్పొరేటర్లు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గుప్తా ఆక్సిజన్ పరిశ్రమకు భూమిపూజ ● పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ● శ్రీసిటీ ప్రగతి, మౌళిక సదుపాయాలు, హరిత కార్యక్రమాలపై ప్రశంస**




**శ్రీసిటీ, ఏప్రిల్ 23, మనం న్యూస్ :** రాష్ట్రఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. ఆయనకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతిని వివరించారు. శ్రీసిటీ పరిశ్రమలలో మధ్య, చిన్న తరహా పరిశ్రమల (ఖిఇఉ) శాతం ఎక్కువగా ఉందన్న ఆయన, ఉపాధి కల్పన, ఆవిష్కరణలు, సరఫరా గొలుసుతో పాటు మంచి పర్యావరణ వ్యవస్థ సృష్టికి ఇది దోహదం చేస్తోందన్నారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ విడిభాగాలు, ఇంజనీరింగ్ వస్తువులు, ఊఇఏ, ఆహార పదార్థాలతో సహా శ్రీసిటీలో తయారయ్యే విస్తృత శ్రేణి ఉత్పత్తుల ప్రదర్శనను మంత్రి తిలకించారు.

**'గుప్తా ఆక్సిజన్' పరిశ్రమకు శంకుస్థాపన..**

కేటగిరికి చెందిన నూతన పరిశ్రమ గుప్తా ఆక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ శంకుస్థాపన కార్యక్రమంలో శ్రీసిటీ ఎండీతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఆ సంస్థ శ్రీ ఇఉ ఆనంద్ గుప్తా వారికి స్వాగతం పలికారు. శ్రీసిటీ వృద్ధిలో మరో ముందడుగుగా పేర్కొన్న మంత్రి, పరిశ్రమ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ఈ కంపెనీ మరింత సుసంపన్నం చేస్తుందని డాక్టర్ సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. 40 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ పరిశ్రమ 2025 అక్టోబర్ నాటికి ఉత్పత్తులు ప్రారంచించనుంది. 'డ్యూగ్యాస్' పేరిట పారిశ్రామిక గ్యాస్ ను ఇది తయారు చేస్తుంది, ఏసీ, ఆటోమోటివ్ రంగాలకు గ్యాస్ సరఫరా చేస్తుంది. ప్రస్తుతం దీని కస్టమర్ల జాబితాలో గోద్రెజ్, బ్లూస్టార్, వర్ల్పూల్ మరియు ఇండియన్ రైల్వేలు ఉన్నాయి. అనంతరం శ్రీసిటీ పరిసరాల్లో మంత్రి పర్యటించారు. ఎవర్టన్ టీ పరిశ్రమను సందర్శించారు. 90 శాతం పైగా స్థానిక గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఈ ఖిఇఉ పరిశ్రమ, మహిళా సాధికారత, సమ్మిళిత వృద్ధికి చక్కని నమూనాగా ఆయన కొనియాడారు.

**ప్రణాళికాబద్ధ అభివృద్ధికి అద్భుత నమూనా 'శ్రీసిటీ'..**

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి శ్రీసిటీ ఒక మంచి నమూనాగా మంత్రి అభివర్ణించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీలో పరిశ్రమల సీఈఓల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రంగా శ్రీసిటీ పనితీరును ప్రశంసించారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ సన్నారెడ్డిని ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, నేతృత్వంలో పీ4, విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రం పయనం సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో ఖిఇఉల వృద్ధి ప్రధాన భాగం అన్నారు. నియోజకవర్గానికి ఒక ఖిఇఉ పార్క్ ఏర్పాటు, ఇంటికో పారిశ్రామికవేత్త తయారీ ముఖ్యమంత్రి విజన్ లో భాగమన్నారు. ఈ లక్ష్యంలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. నూతన పారిశ్రామిక విధానంలో సమతుల్య వృద్ధి, అంకుర సంస్థలకు మద్దతు, నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ఖిఇఉ ప్రచారంపై ప్రస్తావిస్తూ, వెండర్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను ప్రారంభించాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. ఆంధ్రప్రదేశ్ను ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రంగా మార్చడానికి సూచనలను ఆహ్వానించిన మంత్రి, పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చల ద్వారా అభిప్రాయాలను పంచుకున్నారు. వారి పలు ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. గ్రీన్ ఇండస్ట్రియల్ జోన్ హోదా కారణంగా శ్రీసిటీలో కొన్ని పారిశ్రామిక కార్యకలాపాలను నిర్వహించలేకున్నామని, వీటి కోసం శ్రీసిటీకి సమీపంలో ప్రత్యేక ఖిఇఉ పార్కును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కొందరు ప్రతినిధులు మంత్రికి విన్నవించారు. శ్రీసిటీ పర్యటన పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ సన్నారెడ్డి, ఈ తరహా సందర్శనలు రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎంఈ ఇండియా) ప్రెసిడెంట్ ఏపీకే రెడ్డి, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఎంఎస్ ఎం ఈ కార్పొరేషన్ సీఈఓ విశ్వ మనోహరన్, సత్యవేడు ఎమ్మెల్యే కె.ఆదిమూలం, ప్రిన్సిపల్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఎం.శ్రీనివాస శంకర ప్రసాద్, గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాంనాథ్ వెలమాటి, సీనియర్ అధికారులు మంత్రి పర్యటనలో పాల్గొన్నారు.




## పెహల్గాం ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన జనసేన నేతలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23,మనం న్యూస్:** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణం లోని నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయం అవరణలో ఇంఛార్జి వినుత కోటా, నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్, చిన్నతోటి నాగరాజు, భాగ్య లక్ష్మి, కొట్టేడి మదు శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, రమేష్ రెడ్డి, శారద, గాయత్రి, నిర్మల, చందు, శీను తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జెండా అవనతం

**తిరుపతి, ఏప్రిల్ 23 మనం న్యూస్ :**జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 28 మంది పర్యాటకుల మృతులకి నివాళిగా జనసేన పతాకాన్ని ఎన్జీఓ కాలనీలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అవనతం చేశారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఉగ్రదాడిని ఖండించి మూడు రోజుల పాటు సంతాపదినాలు నిర్వహించాలని పిలుపు ఇచ్చారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పార్టీ కార్యాలయాల్లో జెండా అవనతం, క్యాండిల్ ర్యాలీ, శుక్రవారం మానవహారం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జనసైనికులు, వీరమహిళలే కాకుండా దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు పాల్గొని అమరులైన వారికి సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరసింహులు నాయుడు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, సుభాషిణి, బాబ్జి, రాజేష్ ఆచ్చారి, దినేష్ జైన్, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, మునస్వామి, హేమంత్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, శిరీషా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి, ఏప్రిల్ 23 మనం న్యూస్ : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నేడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అభినందించి ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇలాగే జిల్లాలో మంచి ఫలితాలను తీసుకువచ్చి జిల్లాకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించేలా విద్యార్థుల వెన్నంటే ఉండి కృషిచేసిన విద్యాశాఖ, ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులను అభినందించారు.

జిల్లాలో నేడు వెలవడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వివరాలు



**1.కే.ఇంద్రజ(594/600)**
దక్కిలి మండలం, చాపలపల్లి మున్సిపల్ హై స్కూల్

**2. ఎం సేవిత ( 591/600)**
జడ్పీ హైస్కూల్ కోటకాడపల్లి ఎర్ర వారి పాలెం మండలం


**3 .ఏ.వందన (589/600)**
జడ్పీ హైస్కూల్, మైనకురు, నాయుడుపేట మండలం

**4 . ఏ కేతన్ (589/600)**
మున్సిపల్ హై స్కూల్ అగ్రహారం పల్లి.

## ఉగ్ర దాడిపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఖండన




**తిరుపతి, ఏప్రిల్ 23 మనం న్యూస్ :**జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తెసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఎంపీ గురుమూర్తి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# తిరుమలలో భాష్యకారుల ఉత్సవం ప్రారంభం

**తిరుపతి, ఏప్రిల్ 23 మనం న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో భాష్యకారుల ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. 19 రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. మే 2న శ్రీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంథానికి శ్రీభాష్యం పేరుతో వ్యాఖ్యానం చేశారు. అందుకే భాష్యకారులుగా పేరొందారు. శ్రీరామానుజులవారు జన్మించిన అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ శ్రీవారి ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భాష్యకారుల ఉత్సవాల మొదటిరోజున బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట అనంతరం శ్రీ రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయ్యంగార్లు దివ్యప్రబంధ గోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# బహుజన హక్కుల స్ఫూర్తిదాత బి. ఆర్ అంబేద్కర్



అనేక కారణాంతరాల నేపథ్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి రాయడం ఒకింత కష్టసాధ్యమే. అయినప్పటికీ, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంత్యుత్సవాల మొన్న జరుపుకున్నాం. ఇక సమకాలీన సామాజిక యవనికలో సంభవిస్తున్న పరిణామాల నేపథ్యంలో ఆయన మార్గాన్ని మరొక సారి సింహావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. స్ఫూర్తిదాయకమైన ఆయన జీవనయానం ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో కోరలు చాస్తున్న విద్వేష విషమ సమస్యల్ని పరిష్కరించేందుకు అవసరమైన మార్గాంతరాల అన్వేషణకు ఆలంబనగా నిలుస్తుంది. అంబేద్కర్ రచనలు, తాత్విక వివేచన, కృషి విశ్వజనీన సత్యాన్వేషణకు ఒక సమంజసమైన చేర్పుగా నిలుస్తాయి. సామాజిక, రాజకీయ అధికార కేంద్రాల అహేతుకతను, అమానవీయతను ఆయన ధిక్కరించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాధికారం, సంపద, హింసలపై కొనసాగుతున్న అపోహలను ఆయన సవాలు చేశారు. హిందుత్వం, సంప్రదాయం, జాతీయవాదం, న్యాయం, సత్యం వంటి అధిభౌతిక వ్యర్థ భాషణలపై అంబేద్కర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బోధనలు, జ్ఞాపకాల రూపంలో ఆయన ఉనికి మనలోని చెడు నమ్మకాలను, చెడ్డ అంతరాత్మను నిరంతరాయంగా ఎత్తి చూపుతోంది. కుల వ్యవస్థ నిర్మూలనకు, హింసలేని, దోపిడీ లేని శాంతియుతసాంఘిక వ్యవస్థ నిర్మాణానికి దారిచూపిన నవయాన బోధిసత్వుడు ఆయన. డాక్టర్ అంబేద్కర్ యుగకర్త. జ్ఞానాన్ని ఆర్జించటమే కాదు, దాన్ని సమాజ ప్రయోజనానికి ఉపయుక్తం చేశారు. రాజ్యాంగ రచనపై తనదైన శైలిలో ప్రగాఢమైన తాత్విక ముద్రను వేశారు. మనిషిని మనిషిగా చూడటం నేరమనే అమానవ మనుస్మృతిని తోసిపుచ్చుతూ అంటరానితనం రద్దును రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ద్వారా సాధించాలని అంబేద్కర్ స్వప్నించారు. నిజాయితీ, వివేకవంతమైన ఆలోచన, సమాజ హితమైన కార్యక్రమంతో ఆయన జీవించారు. ప్రపంచంలో దుఃఖాన్ని తొలగించాలని చెప్పిన బుద్ధుడి సూత్రాన్నిఅంబేద్కర్ రాజ్యాంగంలోకి అనువర్తింప చేశారు. భౌతికంగా నిష్క్రమించిన తరు వాత కూడా అంబేద్కర్ ఆలోచనలు దేశంలోని సామాజిక న్యాయశక్తుల ఆచరణకు పురిగొల్పుతూనే ఉన్నాయి. గాంధీ, నెహ్రూలతో సమంగా ఎన్నదగిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు దక్కకపోవడం యాదృచ్ఛికమేమీ కాదు. భారత స్వాతంత్ర్య సమరంలో, తరువాత దేశ నవ నిర్మాణం కోసం, సామాజిక న్యాయం కోసం రాజకీయ ప్రక్రియతో బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు న్యాయమైన వాటా కోసం రచించిన వ్యూహా లపై నిర్దేశించిన విధానాలపై నిర్వహించిన సమరశీల పోరాటాలపై చెరగని ముద్ర వేసిన మహనీయుడు అంబేద్కర్. దేశ సామాజిక వ్యవస్థ భౌగోళిక స్వరూపం ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయోద్యమ ప్రజల ఆకాంక్షలతో ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించాడు. ప్రపంచ జ్యోతి బుద్ధుడు సామాజిక విప్లవ ఆరంభకుడు పూలేల దివిటీని అందుకుని ఒక ఇతిహాసంగా సామాజిక ఆర్థిక విప్లవాన్ని గొప్ప ముందంజ వేయించి దేశ చరిత్ర గతిని మార్చిన మహోన్నతుడు అంబేద్కర్. అంబేద్కర్ చేసిన సేవలు, ఆలోచనలు మానవ మర్యాద కోసం, అంతరాలులేని సమాజం కోసం, దోపిడీ పీడనలులేని వ్యవస్థ నిర్మాణం కోసమనే స్పృహను భారతీయ సమాజం కలిగి ఉన్నందువల్లే ఆయన దూరమయ్యి అరవై మూడు సంవత్సరాలు దాటిన ఈ నాటికీ ప్రజలు ఆయన జయంతి, వర్ధంతులు జరుపుకుంటున్నారంటే తమ జీవిత వెలుగు లకు అంబేద్కర్ చేసిన త్యాగభరిత కృషిపట్ల కృతజ్ఞత, ఆయన చెప్పిన విషయాలు ఎంతటి సమకాలీనతను, ప్రాసంగికతను కలిగి ఉన్నాయనడానికి నిదర్శనం.

ప్రపంచ చరిత్రలో కొంతమంది వ్యక్తులు మాత్రమే తమ ఆలోచనలతో, కార్యాచరణతో సమాజాన్ని ప్రగతిపథంలో నడిపించగలరు. అలాంటి వ్యక్తుల్లో డాక్టర్ భీమరావ్ రామ్జీ అంబేద్కర్ ఒకరు. సామాజిక సమానత్వం, రాజనీతిక న్యాయం మరియు ఆర్థిక ప్రగతికి ఆయన చేసిన కృషి ఎనలేనిది. ప్రతి ఏప్రిల్ 14న ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా 'అంబేద్కర్ జయంతి'గా జరుపుకుంటారు. డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్య ప్రదేశ్ లోని మౌతో గ్రామంలో జన్మించారు. ఆయనకు పుట్టినప్పుడు పేరు 'భీమా'. ఆయన తండ్రి రామ్జీ మాలోజీ సబ్హేదార్గా బ్రిటిష్ ఆర్మీలో పనిచేశారు.

అంబేద్కర్ మహార్ అనే అణగారిన కులానికి చెందినవాడు. బాల్యదశ నుంచే ఆయన తలచిన సమాజం కులాల ఆధారంగా విడిపోయి, అణగారినవారిని చిన్నచూపుతో చూడటం ఆయనను ఆవేదనలో ముంచెత్తింది. అంబేద్కర్ విద్య అభ్యాసం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. అణగారిన కులానికి చెందినవారు అన్న కారణంగా పాఠశాలల్లో ఆయన్ను ప్రత్యేక స్థలంలో కూర్చోబెట్టేవారు. ఆయన నీళ్లు తాగాలంటే ఎవరైనా ఉపాధ్యాయుడు వచ్చి పోయాలి. ఈ అన్యాయాలను నిశ్శబ్దంగా తట్టుకుంటూ విద్యలో అపారమైన ప్రతిభను ప్రదర్శించారు.

విద్యలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన అంబేద్కర్, తనకు అనుభవించిన కుల వివక్షను తట్టుకోలేక పోయాడు. సమాజంలో అణగారిన వర్గాలకు సమాన హక్కులు రావాలన్న సంకల్పంతో ఉద్యమాలు మొదలుపెట్టాడు. అస్పృశ్యత ఒక మానవ హక్కుల ఉల్లంఘన అనే దృష్టితో ఆయన ఎన్నో ఉద్యమాలకు నాంది పలికాడు.మహారాష్ట్రలోని మహాడ్ అనే గ్రామంలో 1927లో జరిగిన 'చావదార్ ట్యాంక్ ఉద్యమం' అత్యంత ప్రాచుర్యం పొందింది. ఈ ఉద్యమం ద్వారా అంబేద్కర్ అణగారిన వర్గాలు కూడా ప్రజలే, వారికి కూడా తాగునీటి హక్కు ఉండాలని గట్టిగా తెలియజేశారు. తర్వాత కాలంలో 'కాలిన పత్రాలు ఉద్యమం' ద్వారా మనుస్మృతి వంటి పుస్తకాలను నిప్పుతో కాల్చారు. అలాంటి గ్రంథాలు అణగారిన వర్గాలను అపహాస్యం చేస్తున్నాయని భావించారు. ఈ చర్యలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశాలుగా మారాయి. అంబేద్కర్ హిందూ మతంలో ఉండే కులవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నో ప్రయత్నాలు చేసినా సమాజంలో మార్పులు కనబడకపోవడంతో చివరకు హిందూ మతాన్ని వదిలి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. 1956లో అక్టోబర్ 14న నాగపూర్ లోని ఒక భారీ సభలో ఆయన తన అనుచరులతో కలిసి బౌద్ధమతంలో ప్రవేశించారు. నా జన్మ హిందూగా జరిగింది, కానీ మరణం హిందూగా జరగదు అన్న ఆయన మాటలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

బౌద్ధ మతం గురించి 'బుద్ధ మరియు ఆయన ధర్మం' అనే గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథం ద్వారా బుద్ధ ధర్మంలోని నైతికత, సమానత్వం, శాంతిని ప్రజలకువివరించారు.దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత, దేశ నిర్మాణంలో అతిపెద్ద బాధ్యతలలో ఒకటి రాజ్యాంగ రచన. అంబేద్కర్ గారు 1947లో రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన నేతృత్వంలో ప్రపంచంలోని ప్రముఖ రాజ్యాంగాలన్నిటిని అధ్యయనం చేసి భారతదేశానికి ప్రత్యేకమైన, సమతామూలక రాజ్యాంగాన్ని రూపొందించారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం. ఇందులో అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి మూల సిద్ధాంతాలను చేర్చారు. అంబేద్కర్ చేసిన ఈ కృషికి భారతదేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుంది. డాక్టర్ అంబేద్కర్ రాజకీయ రంగంలో కూడా తన విలక్షణతను చాటారు. ఆయనకు న్యాయశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, సమాజ శాస్త్రాల్లో ఉన్న లోతైన అవగాహన, ప్రజల పట్ల నిబద్ధత, అతుల్యమైన నైతిక ధైర్యం రాజకీయాల్లో ఆయనను ఒక మహత్తర నాయకుడిగా మార్చాయి. 1936లో ఆయన 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' అనే రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ ద్వారా శ్రమికులు, అణగారిన వర్గాల పక్షాన నిరంతరం పోరాడారు. 1942లో అతను షెడ్యూల్ కాస్ట్స్ ఫెడరేషన్ అనే మరో పార్టీని స్థాపించారు. స్వాతంత్ర్యం తర్వాత భారత తొలి కేబినెట్‌లో ఆయన న్యాయమంత్రిగా పనిచేశారు. ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో పలు ముఖ్యమైన చట్టాలను రూపొందించారు. అంబేద్కర్ రాజకీయాల్లో విజయం పొందాలని ఆశించలేదు, కానీ ప్రజల హక్కుల కోసం ఎప్పటికీ నిలబడ్డారు.

అంబేద్కర్ గారు ఒక గొప్ప రచయిత, ఆలోచనాపరుడిగా ప్రసిద్ధి పొందారు. ఆయన రచనలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మకంగా ఉంటాయి. ముఖ్యమైన రచనలు:

Annihilation of Caste - కులవ్యవస్థపై అతికఠిన విమర్శ, The Problem of the Rupee - భారత ఆర్థిక వ్యవస్థపై లోతైన విశ్లేషణ, Thoughts on Linguistic States - భాషా ఆధారంగా రాష్ట్రాల ఏర్పాటుపై అభిప్రాయం, Buddha and His dhamma-బుద్ధ మతంపై సమగ్రమైన గ్రంథం, ఇతర రచనలతో పాటు ఆయన సమకాలీన రాజకీయ పరిస్థితులపై కూడా అనేక వ్యాసాలు రాశారు. ఆయన రచనలు నేటికీ విద్యార్థులు, పరిశోధకులు అధ్యయనం చేసే మూల స్రోతసులుగా ఉన్నాయి.అంబేద్కర్ గారి సేవలు భారతదేశానికి ఓ మార్గదర్శక దీపంలా నిలిచాయి. ఆయన మానవత్వం, సమానత్వం, స్వేచ్ఛపై విశ్వాసం దేశ నిర్మాణంలో కీలక పాత్ర వహించాయి. ఆయన ఆలోచనలు రాజ్యాంగ పాఠశాలలో మాత్రమే కాదు, సమాజంలో ప్రతి వర్గానికీ మార్గదర్శకంగా నిలిచాయి.నేడు దేశంలో పలు విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు అంబేద్కర్ పేరిట ఉన్నాయి. యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో 'అంబేద్కర్ స్టడీస్' కేంద్రం, ఢిల్లీలో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ వంటి ఎన్నో సంస్థలు ఆయన ఆలోచనల ప్రచారానికి కృషి చేస్తున్నాయి. అంబేద్కర్ గారి జీవితం ఒక ఉద్యమం. ప్రతి యువతకి ఆయన జీవితం నుండి పాఠాలు చాలా ఉన్నాయి.ఆయన జీవితం విద్యతోనే మార్పు సాధ్యమని చెబుతుంది. వ్యక్తిగత హక్కులు, అభివృద్ధికి స్వేచ్ఛ ఉండాలి.

**నైతిక విలువలు:** ధైర్యం, సత్యం, నిబద్ధత - ఇవే నిజమైన జీవన మూలాలు.డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఒక మేధావి, రాజనీతి శాస్త్రవేత్త, ఆర్థికవేత్త, న్యాయవాది మాత్రమే కాక, భారత దేశానికి ఒక ప్రాణం. ఆయన చేసిన సేవలు, ఉద్యమాలు, రచనలు ఈ దేశపు భావితరాలకు దిశా నిర్దేశనం చేస్తాయి. ప్రతి ఏప్రిల్ 14న ఆయన జయంతిని ఘనంగా జరపడం ఆయన పట్ల మన గౌరవాన్ని వ్యక్తపరచే పద్ధతి. కానీ అదే సమయంలో, ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టి, సమాజాన్ని సమతా మార్గంలో నడిపించడం నిజమైన అంబేద్కర్ జయంతి ఉత్సవం.

**- మన్నారం నాగరాజు**
రాష్ట్ర అధ్యక్షుడు
తెలంగాణ లోక్‌సత్తా పార్టీ
95508 44433

## నే చేసిన తప్పేంటి



భవిష్యత్‌పై మధురోహలతో
ఏడడుగులు నడచిన చెలికానితో
ప్రకృతి ఆస్వాదిస్తున్న వేళ
మతమౌఢ్యపు ముసుగులో
ఉన్మాదంతో ఉగ్రవేదం రాస్తూ
దానవత్వాన్ని ప్రభోదిస్తూ
సాటి మనుషుల ఉసురుదీయ
అసురులైన మనుషుల చేతిలో
పెళ్ళైన నాల్గోరోజే నాకు వైధవ్యం
నే చేసిన తప్పేమిటి? నా కెందుకీ శిక్ష?
నా గుండెల్లో రగులుకున్న
కార్చిచ్చుకెవరు బాధ్యులు
మాటలురాని మృగాలు
మంచిగ కలిసి జీవిస్తున్నా,
మానవత్వాన్ని మంట గలుపు తోన్న
ఓ మతమా!
నీవల్ల మాయమైన
మనిషి తత్వాన్ని ఎక్కడని వెతకాలి?
నీకు తెలిస్తే కాస్తంత చెప్పవూ!

**(ఉగ్ర దాడిలో పెళ్ళైన నాల్గో రోజే వైధవ్యం)**

**వేమూరి శ్రీనివాస్**
9912128967

# లెనిన్ ఖనన ప్రక్రియను నిలిపివేయాలి




ప్రథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత, రష్యా మాజీ అధ్య క్షుడు వి.ఐ.లెనిన్ అంత్యక్రి యలకు రష్యన్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రసార మాధ్యమాలు వెల్లడిస్తున్నా యి.'లెనిన్ చనిపోయిన 101 ఏళ్లకు అంత్యక్రియ లు నిర్వహించాలి' అని రష్యన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి.

లెనిన్ భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం రెడ్‌స్క్వేర్ మ్యూజియంలో 1930 నుండి ప్రజల సందర్శనార్థం గత 95 ఏళ్లు పైగానే పటిష్టంగా భద్రపరుస్తూనే ఉన్నారు. కాని ఇప్పుడు 'సామాన్యుల మాదిరిగా లెనిన్ భౌతికకా యానికి 2025 సెప్టెంబర్ 3నాడు ఆయన స్వస్థ లం ఉల్యాన్వోస్కోలో ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు హాజరయ్యే కార్యక్రమంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలి' అని రష్యా అంతర్గత శాఖా నిర్ణయించడం గమనార్హం. ఈ తరుణంలో లెనిన్ మృతదేహాన్ని ఈ క్రమంలో నిత్యం వేలాది మంది సందర్శించే లెనిన్ మ్యూజి యం శాశ్వతంగా మూతపడడం విచారకరం.

1924 జనవరి 21 నాడు వ్లాదిమిర్ లెనిన్ 53 సంవత్సరాల వయసులో మరణించాడు. మరణించిన రెండు రోజుల తర్వాత సోవియట్ దళాలు లెనిన్ మృతదేహాన్ని గోర్కిలోని ఆయన ఇంటి నుండి రైలులో మాస్కోకు తీసుకెళ్లి అక్కడ హౌస్ ఆఫ్ ది యూనియన్స్ యొక్క గ్రాండ్ హాలులో ఒక శవ పేటికలో ఉంచి మూడు రోజుల పాటు ప్రజల సందర్శనార్థం ఉంచి జనవరి 27న మృత దేహాన్ని రెడ్ స్క్వేర్‌కు తరలించారు. ఆయన మృత దేహాన్ని సంతాపానికి వచ్చేవారు సందర్శించ డానికి అను వైన నిర్మాణాన్ని నిర్మించే పనిని ఆర్కిటెక్ట్ అలెక్సీ షుసెవ్ అప్పగించారు. మాస్కోలోని క్రెమ్లిన్ గోడకు దగ్గరగా ఉన్న రెడ్ స్క్వేర్లో నిర్మించిన చెక్క సమాధి లోపల జనవరి 27న లెనిన్‌ని శవ పేటికలో ఉంచారు.

మాస్కోలోని రెడ్‌స్క్వేర్ అంచున క్రెమ్లిన్ గోడల పక్కన సోవియట్ యూనియన్ వ్యవస్థాపక పితామహుడు వ్లాదిమిర్ లెనిన్ మృతదేహాన్ని సంరక్షించిన రాతి సమాధి ఉంది. ప్రపంచ నాయకులను ఎంబామ్ చేసి తరువాత ఖననం చేసినప్పటికీ లెనిన్ మరణించిన ఒక శతాబ్దం తర్వాత కూడా ప్రత్యేక పర్యవేక్షణ చర్యల మూలంగా ఆయన భౌతికకాయం చెక్కుచెదరకుండా అలానే ఉండడం ప్రత్యేకతని సంతరించుకుంది. లెనిన్ మృతదేహాన్ని పూర్తిగా ఆచరణాత్మక కారణాల వల్లే ఎంబామ్ చేశారు అని స్పష్టంగా చెప్ప వచ్చు. సోవియట్ యూనియన్ యొక్క ఆదర్శా లు లెనిన్ సమాధి ద్వారా ప్రతిబింబి స్తూనే ఉన్నాయి. సోవియట్ ప్రజ లు కమ్యూనిస్ట్ శ్రమ ఫలా లను అందరూ ఆస్వాదించగల ప్రకా శవంతమైన భవిష్యత్తు కోసం ఎదురుచూడాలని ఆయన సమాధి చెప్పకనే చెబుతుం డటం గమనార్హం.



'నేడు మాస్కో నడిబొడ్డున లెనిన్ సమాధి కమ్యూనిస్ట్ శక్తికి ఒక చిహ్నంగా మారింది'.

ఆర్కిటెక్ట్ అలెక్సీ షుసేవ్ రూపొందించిన పాలరాయి,పోర్ఫిరీ,గ్రానైట్ మరి యు లాబ్రడోరైట్లతో కూ డిన కొత్త శాశ్వత రాతి సమాధి నిర్మాణం పదహారు నెలలు కొన సాగి చివరకు 1930 అక్టోబర్లో పూర్త యినప్పటి నుండి లెనిన్ మృతదేహాన్ని దాదాపు నిరంతరం ప్రజల సందర్శనార్థం ఉంచారు. 1941 అక్టోబర్ నెలలో రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా లో గ్రేట్ పేట్రియాటిక్ యుద్ధంగా పిలువబడే సమ యంలో మాస్కోను స్వాధీనం చేసుకునే అవకాశం కనిపించినప్పుడు లెనిన్ మృతదేహాన్ని సైబీరియా లోని త్యూమెన్‌కు తరలించి యుద్ధ విరమణ తర్వాత ఆయన భౌతికకాయాన్ని తిరిగి యధాస్థానానికి తీసుకురావడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

1991లో సోవియట్ యూనియన్ పతనం చెందే వరకు లెనిన్ మృతదేహం నిరంతర సంరక్షణ పనులకు సోవియట్ ప్రభుత్వం నిధులు సమకూర్చింది. 1991 తర్వాత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని నిలిపివేయగా ఆ తర్వాత సమాధికి ప్రైవేట్ విరాళాల ద్వారా నిధులు సమకూర్చారు. 2012 నుండి సమాధి పునాది పునర్నిర్మాణానికి నోచుకుని 2013 నాడు తిరిగి తెరవబడింది. 2016లో రష్యన్ ప్రభుత్వం తన మునుపటి నిర్ణయాన్ని మా ర్చుకుని లెనిన్ మృతదేహాన్ని సంరక్షించడానికి 13 మిలియన్ రూబిళ్లు ఖర్చు చేస్తామని ప్రకటించి ఆ దిశగానే ముందుకు సాగింది.

1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత లెనిన్ భౌతిక కాయాన్ని క్రెమ్లిన్ వాల్ నెక్రో పోలిస్‌కు తరలించాలనే ఆలో చన బహిరంగంగా తీవ్ర చర్చనీ యాంశమైంది. 'లెనిన్ సమా ధిని కూల్చివేసి సెయింట్ పీటర్స్ బర్గ్‌లోని వోల్కోవ్ స్మశాన వాటిక లో ఆయన తల్లి మరియా అలె గ్జాండ్రోవ్నా ఉలియానోవా పక్కన లెనిన్ భౌతికకాయాన్ని ఉంచాలి' అని రష్యన్ ఆర్థోడాక్స్ చర్చి మద్దతుతో అప్పటి రష్యా అధ్యక్షుడు బోరిస్ యెల్ట్సి న్ ప్రణాళిక రచించారు. అయితే ఆనాడు వ్లాదిమిర్ పుతిన్ అభ్యంతరం వ్యక్తం చేయడం గమనార్హం.

ఆర్థిక భారం దృష్ట్యా లెనిన్ అంత్యక్రియలు నిర్వహించాలి అని ప్రభుత్వం భావిస్తుంది అని రియా నోవోస్టి ఏజెన్సీ వెల్లడించడం గమనార్హం. 'లెనిన్ మృతదేహాన్ని సంరక్షించడానికి చాలా ఎక్కువ ఖర్చు కావడంతో ఆర్థిక కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకోబడింది.లెనిన్ చనిపోయి 100 ఏళ్ళు దాటి 101 ఏళ్ళు కావస్తుంది. ఆయన భౌతికకాయాన్ని భద్రపరచడం కోసం ప్రతి నెల ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. ఇలా 100 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మృతదేహాన్ని సంరక్షించడానికి అవసరమైన నెలవారీ అవసరాలను మేము ఇకపై తీర్చలేము. ఇది ఆర్థికంగా భారమవుతుంది' అని రష్యా ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పేర్కొనడం ఏమాత్రం సహేతుకం కాదు.

రష్యన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆయా భావజాలాలతో సంబంధం లేకుండా కమ్యూనిస్టులు మరియు కమ్యూనిస్టు యేతరులు లెనిన్ అంత్యక్రియలు నిర్వహించడంపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ నిర్ణయం ఏమాత్రం ఆమోదయోగ్యం కానేకాదు. ఒక రకంగా ప్రభుత్వ నిర్ణయం 101 ఏళ్ళ చరిత్ర ఉన్న లెనిన్ భౌతిక కాయానికి ఘోర అవమానాన్ని మిగుల్చగలదు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రష్యన్ ఫెడరేషన్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రెస్ ఆఫీస్ తీవ్ర అసంతృప్తిని వెల్లడించి అధ్యక్షుడు పుతిన్‌ను వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని దానిని రద్దు చేయాలని పిలుపునివ్వడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అందువల్ల ఇకనైననూ రష్యన్ ప్రభుత్వం లెనిన్ ఖనన ప్రక్రియను నిలిపి వేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా అంతర్జాతీయంగానూ కమ్యూనిస్ట్ శక్తులు రష్యన్ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అంతిమంగా 'లెనిన్ వ్యక్తిత్వ ఆరాధనను సజీవంగా ఉంచడానికి, సోవియట్ చట్టబద్ధతను నిలబెట్టడానికి మరియు అసాధారణంగా విలాస వంతమైన అంత్యక్రియల అవసరాన్ని నివారించడానికి బలీయమైన కమ్యూనిస్ట్ రాజ్యాన్ని స్థాపించిన లెనిన్ ఆశయాలకు నేడు లెనిన్ భౌతికకాయం ప్రతిరూపంగా నిలుస్తుంది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**- జె.జె.సి.పి. బాబూరావు**
94933 19690

## పహెల్గాం

ఇప్పుడు నువ్వు రావు
లేవు అని తెలుసు
నాకు మాత్రమే ఇలా
జరిగింది అని
నేనేం
అనుకోవడం లేదు

కానీ !
ఈ యుద్ధం ఎప్పుడు ఆగుతుందని
ముగుస్తుందని మాత్రమే
నేను అడుగుతున్నాను

ఈ సుందర ప్రదేశంలో
నీతో పాటు , నాతో పాటు
ఎందరో క్షతగాత్రులయ్యారు
మరెందరో మరణించారు

అయినా ! ఇలా కాదు కదా
మరణించాల్సింది
టెర్రరిస్టులు గన్ మోతలకు
పిట్టల్లా రాలిన మిమ్మల్ని చూసి
నా గుండే ఆగిపోయింది
నేను బతికివున్నా లేనట్టే
ఇప్పుడు ! నా ఆలోచన
ఈ యుద్ధాన్ని
ఈ టెర్రరిస్టులను ఎలా ఆపాలని
ఎలా అంతం చేయాలని మాత్రమే !
మీరెవరు రారు , లేరని తెలుసు.

**(పహెల్గాం దాడిలో మరణించిన వారికి నివాళి)**


**- తంగిరాల. సోని**
96766 09234



# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?



చారిత్రకంగా భారత దేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ'స్వయం పరిపాలన'కు నాంది పలికింది.స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కొరకు మూడంచెల 'పంచాయతీ రాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం జరిగినది.ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది.అదేవిధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది.మనదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక,సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్నిప్రారంభించింది.తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవా పథకంక్షేత్ర స్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక పోయాయి.వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కొరకు భారత ప్రభుత్వం1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది.ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారి తీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా రెండవది ఆంధ్ర ప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. దీనిని 1993,ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది. భారత ప్రభుత్వం అధికారికంగా 2010నుండి ప్రతి ఏటా ఈ రోజు 'జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం'గా నిర్వహించడం జరుగు తుంది.ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243అ నుండి 243 వరకు నిబంధనలు పొందుపరిచారు. రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి,పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం యొక్క ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హోదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యు లందరూ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. గ్రామ పంచాయతీ పౌర సరఫరాల కల్పన, మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధి దీపాల నిర్వహణ,రోడ్లు, జనన మరణాలు నమోదు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించిన, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ సభలే నిర్వహించాలి కానీ ఆచరణలో జరగడం లేదు.ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నిరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీన వర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించిన మేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికి గల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు,కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం,లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా ఖేతారు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనీ లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకు పోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలం నుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుంది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బతింటుంది.



గ్రామ స్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు,కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరిస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బతీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి 'కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ' పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించి, పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా,స్థానిక సంస్థలకు జవాబుదారిగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమౌతుంది.

**(నేడు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం)**

**- సంపతి రమేష్ మహారాజ్**
7989579428

# పొగాకును కొనుగోలు చేయాలి

## రైతులను మోసం చేస్తున్న కంపెనీల పై క్రిమినల్ కేసులు పెట్టాలి



కర్నూలు ఏప్రిల్ 23మనం న్యూస్:మండల వ్యాప్తంగా రైతాంగం దగ్గర ఉన్న పొగాకును వెంటనే ఆయా కంపెనీలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేయని కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ లు డిమాండ్ చేశారు బుధవారం నాడు ఈ మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పొగాకు రైతుల ను ఆదుకోవాలని వారి దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 800 ఎకరాల మేర పొగాకును సాగు చేశారని పొగాకు సాగుకు ముందు రైతుల కు అనేక ఆశలు భ్రమలు ఆయా కంపెనీలు కల్పించి తీరా ఇప్పుడు మోసం చేస్తున్నాయని విమర్శించారు సాగుబడి సందర్భంగా మొక్కలు ఇతర ఖర్చులు కంపెనీ భరిస్తుందని అదేవిధంగా పంట వచ్చిన తర్వాత క్వింటాలకు 15 వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తామని చెప్పి తీరా పంట విరివిగా వచ్చిన తర్వాత ఐదు నుంచి ఎనిమిది వేల రూపాయలకు క్వాలిటీ లేదు పంటలో నాణ్యత తక్కువ ఉందని పేరుతో రైతాంగాన్ని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా దేవనకొండ పొట్లపాడు కుంకనూరు వెలమకూరు చిలిమి చలిమల కరివేముల తదితర గ్రామాల రైతుల దగ్గర ప్రస్తుతం పొగాకు పంట అమ్మకం కొరకు ఉందని కంపెనీలు మేము కొనుగోలు చేయలేమని చెప్పి చేతులెత్తేస్తూ రైతాంగాన్ని తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని వారు విమర్శించారు సాగుబడి సందర్భంగా ఒక మాట పంట వచ్చిన తర్వాత ఒక మాట చెప్పి రైతుల నుండి చాలా చౌకగా పొగాకును కొనుగోలు కొనుగోలు చేయాలన్న దుర్బుద్ధితో కంపెనీలు ఉన్నాయని వాటిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు న్యాయం చేకూరే విధంగా పంటలు కొనుగోలుకు సహకరించాలని ఈ మేరకు కంపెనీలతో మాట్లాడాలని రైతులకు అన్యాయం చేసే కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు పోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండురంగడు సురేంద్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ



- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, ఏప్రిల్ 23మనం న్యూస్: జిల్లాలోని 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వేసవి సెలవుల్లో వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు.. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోనైపుణ్య శిక్షణ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా లో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు వేసవి సెలవులలో వర్చువల్ విధానం లో 21 వ సెంచురి ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వారి ద్వారా నైపుణ్య కోర్స్ ను ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. గ్రామీణ, పేద, మధ్య తరగతి పిల్లలు సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపిక అయ్యేందుకు ఈ ఫౌండేషన్ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు.

**సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ**

వేసవి సెలవులలో పిల్లలు తమ ఇంటి వద్దే ఉండి ఆన్లైన్ లో ఈ కోర్స్ ను నేర్చుకోవచ్చని, కృష్ణప్రదీప్ 21 వ సెంచరీ ఐఅఖి అకాడమీ, హైదరాబాద్ కు చెందిన సీనియర్ ఫాకల్టీ ఈ సబ్జకట్స్ పై పూర్తి అవగాహన కల్పిస్తారని తెలిపారు. జిల్లా విద్యా శాఖాదికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఈ క్లాస్ లను యూ ట్యూబ్ లో కూడా ఉంచుతామని, ప్రతిరోజు జరిగిన పాఠ్యంశాలపై హోమ్ వర్క్ కూడా ఉంటుందని,మెటీరియల్ ఇఛీజ లో విద్యార్థి మొబైల్ కు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పనాధికారి సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## కొంతలపాడు గ్రామ దేవరలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు ఏప్రిల్ 23మనం న్యూస్: కర్నూలు రూరల్ మండలంలో ని ఆర్.కొంతలపాడు గ్రామంలో జరిగిన గ్రామ దేవరలో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికి శాలువాలు , పూలమాలలతో సన్మానించారు.. అనంతరం ఎం.పి నాగరాజు గ్రామ దేవతలైన మారెమ్మ , కర్రెమ్మ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఎం.పి వెంట గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడిని ఖండించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు ఏప్రిల్ 23మనం న్యూస్: జమ్మూకాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో ఖండించారు... ఉగ్రవాదుల దాడిలో 26 మంది మరణించడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు.. మృతుల్లో ఇద్దరు తెలుగు వారు ఉండటం అత్యంత బాధాకరమన్నారు.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎం.పి నాగరాజు... మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు..

## నారాయణ విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన



కర్నూలు ఏప్రిల్ 23మనం న్యూస్: 20204-25 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారని క్లస్టర్ అన్వర్ భాష తెలిపారు. పది ఫలితాలలో రాణించిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ముందుగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన అనంతరం క్లస్టర్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో స్కూలు తరుపున 590మార్కులు ముగ్గురికి, 580మార్కులు ఏడుగురికి, 550మార్కులు 26మందికి, 500మార్కులు 49మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రణాళిక బద్ధమైన పరీక్షలు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం వలన అత్యుత్తమ మార్కులకు సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు.

# వన్యప్రాణాలకు హాని తలపెడితే జైలుకే

- వేటాడినా.. ఉచ్చు బిగించినా.. కటకటాలు
- మదనపల్లె అటవీ శాఖ సబ్ డి ఎఫ్ శ్రీనివాస్



మదనపల్లి, ఏప్రిల్ 23 మనం న్యూస్ : వన్యప్రాణులను కాపాడటం అందరి బాధ్యత. వన్యప్రాణాలకు హాని తలపెడితే జైలుకు పంపాల్చి వస్తుందని మదనపల్లె అటవీ శాఖ సబ్ డి ఎఫ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. వేటాడినా.. ఉచ్చు బిగించినా.. కటకటాలు తప్పవన్నారు. మదనపల్లెలో చిరుత పులి మృతి ఘటన అందరిని కలిసి వేసింది. అలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా నాలుగు రేంజ్ లలో కట్టు దిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అటవీ లోపల, బయట ఉన్న నీటి సెలాలు వాగులు, వంకల వద్ద ఎవరైనా వేటగాళ్లు ఉచ్చులు బిగించారా లేదా అని ప్రత్యేక టీం ల ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని చెప్పారు. అడవులకు నిప్పు పెట్టడం కాల్చడం వంటివి చేయరాదని కళాజాతాలు నిర్వహించి చైతన్య పరచడం చేశామని పేర్కొన్నారు. వన్యప్రాణులు కనబడితే హాని తలపెట్టకండని తమకు సమాచారమిచ్చి వాటి మనుగడకు సహకరించాలని సబ్ డి ఎఫ్ కోరారు. పొనేటిపాలెంలో చిరుత పులి మృతి ఘటనలో దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఆర్ఓ జయప్రసాదరావు, డిఆర్ఓ మదన్, ఏబీవోలు, ఎఫ్బి వోలు పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్,ఏప్రిల్ 23,(మనం న్యూస్): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల లో ఆయన మాట్లాడారు .గతం లో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణిస్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు ,రైతు సంఘాలు, అందరితో చర్చించి,గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకొచ్చిందన్నారు. ధరణి పార్ట్ బి లో సుమారు పది లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కొత్త చట్టంలో భూముల రికార్డుల బాధ్యత, భద్రత రెవెన్యూ శాఖ తీసుకుంతుందన్నారు .అలాగే రైతుల భూముల హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూ ధార్ కార్డును ప్రభుత్వ ఇవ్వనుందని,దీని ద్వారా ఏ సర్వే నెంబర్ లో ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తుంది అన్నారు .ధరణి రాకముందు భూములన్నింటిని వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను ప్రభుత్వం తీసివేసిందని, ఇప్పుడు ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని,భూ భారతిలో కిందిస్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డిఓ కు ఉందని తెలిపారు. భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని, దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు. గతంలో ఉన్న చట్టానికి, ఇప్పటి చట్టానికి పోలికనే లేదని, రైతులకు ఎంతో మేలు కలిగించే భూ భారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు.

**తెలంగాణలో భూ భారతి చట్టం రావడం శుభసూచకం -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణలో భూ భారతి చట్టం రావడం శుభసూచకమని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు భూదార్ కార్డు ఇవ్వడం, రికార్డుల నిర్వహణ, సవరణ వంటివి శాశ్వతంగా ఉండిపోతుందన్నారు .అలాగే ఈ చట్టంలో అప్పీల్ పద్ధతి ఉందని, ఎక్కడైనా తప్పు జరిగితే సవరించే అవకాశం చట్టంలో ఉందని, గతంలో లాగా సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. రికార్డులను సవరణలు చేసే అధికారం, ప్రతి సంవత్సరం రికార్డులను భద్రపరిచే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో కాకపోతే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు,స్థానిక తహసిల్దార్ జమీరుద్దీన్,మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ఫెయిల్..

### సుసైడ్ చేసుకున్న విద్యార్థిని బిక్కనూర్ లో ఘటన



కామారెడ్డి క్రైమ్, ఏప్రిల్ 23 ( మనం న్యూస్ ): తల్లిదండ్రులు లేకున్నా ఈ విద్యార్థినినానమ్మ దగ్గర ఉంటూ కష్టపడి చదువుకుంది.. నానమ్మే అన్నీతానై చూసుకుంది. అయితే ఇంటర్లో ఫెయిల్ కావడంతో దిగులుపడి ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర ఘటన భిక్కనూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రెడ్డి పూజ(17)కు తల్లిదండ్రులు లేరు. నానమ్మతో ఉంటుంది. కామారెడ్డి పట్టణంలోని ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ చదువుతోంది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పూజ ఫెయిలైంది. ఇంట్లో నానమ్మ లేకపోవడంతో తన పెద్దమ్మ ఇంట్లో నిద్రించింది. తాను ఇంటర్ ఫస్టియర్లో ఫెయిలయ్యానని చెప్పుకుని బాధపడింది. ఉదయం ఇంటిముందు వాకిలి ఊడ్చి వస్తానని వెళ్లిన పూజ తిరిగి రాకపోయేసరికి పెద్దమ్మ వెళ్లి చూడగా.. అప్పటికే ఒళ్లంతా కాలిపోయి విగతజీవిగా పడి ఉంది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రగతి పత్రాల అందజేత




ఎల్బీనగర్ ఏప్రిల్ 23 (మనం న్యూస్): దారుల్ షిఫా ప్రభుత్వ ప్రాథమిక అంద బాలుర పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో భాగంగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహదూర్పుర - 1 డిప్యూటీ ఐఓఎస్ హరి నారాయణ హాజరు అయ్యారు. మాట్లాడుతూ చదువుకొని విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అంచలంచలుగా ఎదగాలని అన్నారు. ఈ పాఠశాలకు అడ్మిషన్స్ తీసుకొచ్చి పాఠశాల పురాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి , ఉపాధ్యాయులు. విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఏదైన సమస్య వుంటే నా దృష్టికి తీసుకురండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



వరంగల్, ఏప్రిల్ 23(మనం ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్యలు వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిం చారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకున్నారురు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమన్నారు. సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి,నాగయ్య, అనంతయ్య, సురేంద్ర ఆర్.ఐ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి, దుంపల రంజిత్ కుమార్



మంచిర్యాల, ఏప్రిల్ 23(మనం న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికులకు అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి, దుంపల రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలపై మంచిర్యాల జిల్ల కలెక్టర్ కార్యాలయం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ( సిఐటియు) , జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని కలసి పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బియ్యంలో పురుగులు వస్తున్నాయని జిల్లా డిఈఓకు చెప్తే, వస్తే ఏరి మంచిగా పెట్టండి అంటూ చులకనగా మాట్లడటం సరి కాదని, అలాగే పురుగులు వస్తున్నాయని కార్మికుల తొలగింపులు కూడా సరికాదని అన్నారు .

# పేదల కోసమే సన్నబియ్యం పథకం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

వరంగల్ జిల్లా/పర్వతగిరి: ఏప్రిల్ 23 (మనం ప్రతినిధి): బుదవారం పర్వతగిరి మండల కేంద్రంలో చెనిమాల పుష్ప నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు భోజనం చేశారు. అన్నదాత సుఖీభవ అని దీవిస్తూ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీరను బహుమానంగా సమర్పించగా, ఎమ్మెల్యే ఇంటి ఆడపడుచుల కట్నం పెడుతూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


### మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రవి



మరిపెడ, ఏప్రిల్ 23 (మనం న్యూస్): వేసవికాలంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు. రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విదంగా, ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, తెలిపారు. ప్రతి బుధవారం, శనివారా లలో పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీ,బి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రాలలో మందులు మరియు ఓ ఆర్ ఎస్ ద్రావణాలు అందుబాటులో ఉండాలని, వడదేబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మంగమ్మ,సూపెర్వైసర్ కృష్ణ,సుదర్శ న్, మాధవి, లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్,సాయిశ్రీ, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కల

- ఇకపై సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా గుర్తింపు
- కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు



**మంచిర్యాల, 23, ఏప్రిల్, ( మనం న్యూస్):** సింగరేణి జనరల్ మజ్దూర్ల కు శుభవార్త . నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల ల డిజిగ్నేషన్ మార్పుకోరిక. ఇకపై సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా గుర్తింపు గా కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ ఉత్తర్వులు తాజాగా జారీ చేసిన సింగరేణి యాజమాన్యం. సింగరేణి సంస్థలో కేటగిరి-1 లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం బుధవారం అనగా ఏప్రిల్ 23వ న ఉత్తరులు జారీ చేసింది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్కుల ర్ జారీ చేయడం జరిగింది. కొన్ని పదుల ఏళ్లుగా ఉన్న ఈ డిజిగ్నేషన్ దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తున్నది, మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం, సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు, బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తు, జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారని చెప్పాలి . గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు, కానీ నేడు కారుణ్యా నియామకాల్లో (డిపెండెంట్ లు) ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నం దువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ ఎన్. బలరాం కు కార్మికులు, కార్మిక సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరాంపూర్ ఏరియా స్ట్రక్చర్ సమావేశం

- పాల్గొన్న ఏరియా జిఎం, అధికారులు-గుర్తింపు సంఘం చర్చల ప్రతినిధులు



**మంచిర్యాల, 23, ఏప్రిల్, ( మనం న్యూస్):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో చాలా కాలం తర్వాత సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధుల మధ్య శ్రీరాంపూర్ ఏరియా స్ట్రక్చర్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా , ఎస్.ఓటు జిఎం సత్యనారాయణ, పర్సనల్ డిపార్ట్మెంట్ ఏరియా డీజీఎం అరవింద రావు, సంబధిత గనులు, డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అలాగే గుర్తింపు సంఘం, ఏఐటియుసి యూనియన్ తరపున చర్చల ప్రతినిధులు గా బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరు కొమరయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏరియా కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, బాలకృష్ణ లు పాల్గొన్నారు. ఏరియాలో స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం యూనియన్ నాయకులు ప్రతిపాదించిన పలు డిమాండ్ లపై యజమాన్యం యూనియన్ మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. డిమాండ్ ల ముఖ్య వివరాల ప్రకారం, అన్ని గనుల్లో కొత్తగా వచ్చిన ఎస్డిఎల్ యంత్రాలకు సౌకర్యంగా ఉండేలా కొత్త సీట్లను ఏర్పాటు చేయాలని, ఆర్కే -6 గని మ్యాగజైన్ మూలమలుపు దగ్గర సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఆర్కే-7, ఆర్కే న్యూటెక్ గనుల మ్యాన్ వె లలోని ల్యాండ్ ఫోన్లు మరమ్మతులు చేయించాలని, మాస్టర్ డిస్ ప్లే బోర్డును ఏర్పాటు చేయాలని, అవి పని చేయడం లేదని అధికారులకు నాయకులు తెలిపారు. అదేవిధంగా ఆర్కే న్యూ టెక్ గనిలో కంపెనీ అవసర నిమిత్తం ఉపరితలం పై పనులు చేయించి అదే రోజు వారికి అండర్ గ్రౌండ్ లో కోత విధించడం నిలిపివేయాలని, ముక్కిడి పోచమ్మ ఆలయం దగ్గర ఉన్న డంపింగ్ యార్డును అక్కడి నుంచి తరలించాలని, ఏరియాలోని ఎంవిటిసిలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాలు, స్టాఫ్ కు, కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు , మరమ్మతులు చేయాలని, ఏరియా స్టోర్ లోని అన్ని షెడ్ లలో ఎలక్ట్రికల్ వైరింగ్ సక్రమంగా చేయించాలని ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, పురుషులకు మరుగుదొడ్లు నిర్మించాలని,టెండాల్ సూపర్వైజర్లు నియమించాలని అన్నారు. అదేవిధంగా స్టోర్ కు కొత్తగూడెం నుంచి మెటీరియల్ తక్కువగా వస్తుందని అవసరం మేరకు మాత్రమే తెప్పించాలని, ఉదాహరణకు చలానా బుక్కులు నెలకు 10 మాత్రమే, షాట్ ఫైరర్ బుక్కులు 15 మాత్రమే కానీ , ప్రతి నెలకు కావాల్సింది 5 వందలని అలాగే ఓవర్ మెన్ , సర్దార్ బుక్స్ కూడా తక్కువ వస్తున్నాయన్నారు. శ్రీరాంపూర్ ఆస్పత్రికి సంబంధించి 9 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారని డాక్టర్ లను నియమించాలని, ప్లేడేలలోమొదటి బదిలీలో వార్డు అసిస్టెంట్ల లను నియమించాలని, అదేవిధంగా మూడు చుక్కలలో ఎన్ అండ్ పిసి సిబ్బందిని నియమించాలని, ఫార్మాసిస్టు ,ఫిజియోథెరఫిస్ట్ లకు ప్లే డే లు ఇవ్వాలని, సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఖాళీలను సీనియార్టీ ప్రకారం గతంలో ఉన్న ప్యానల్ లిస్ట్ నుంచి ఇవ్వాలని డిప్యూటేషన్ లో పంపించరాదన్నారు. అదేవిధంగా బేసిక్ తగ్గిందని సర్ఫేస్ జనరల్ మాస్టర్ రద్దు చేసుకున్న వారి స్థానాలను ప్యానల్ లిస్ట్ నుంచి భర్తీ చేయాలన్నారు. పదవి విరమణ కన్న మూడు నెలల ముందే కార్మికులు క్వార్టర్ ను ఖాళీ చేస్తే యాజమాన్యం ఆ కార్మికుడికి క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని నాయకులు అధికారులకు వివరించారు . శ్రీరాంపూర్ డివిజన్ లో గత 40 సంవత్సరాల నుంచి నివాసం ఏర్పరచుకున్న కార్మికులు, కార్మికేతర్ల ఇంటి మరమ్మతుల కోసం కోరినప్పుడు, ఏర్పాటు చేసే కమిటీ ప్రతినెల సమీక్ష చేసి ఇంటి మరమ్మతులకు అనుమతిని మంజూరు చేయాలని, అన్ని గనుల్లో రోప్ స్లె సర్ , హామర్ మెన్ , బ్లాక్ స్మిత్ , కార్పెంటర్లను నియమించాలని ఆథరైజేషన్ ఇవ్వాలని, యాక్టింగ్ లను రికార్డ్ చేయాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విన్నవించారు.

## ఫూలే సినిమాను విడుదల చేయాలి

**మంచిర్యాల 23,ఏప్రిల్ (మనం న్యూస్ ):**మహాత్మా ఫూలే జీవిత చరిత్రపై హిందీలో వస్తున్న ఫూలే సినిమాకు అడ్డంకులను తొలగించి యధాతథంగా విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజున మంచిర్యాల బీసీ భవన్ లో నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భరతమాత బిడ్డలలో అనైక్యతను సృష్టించిన కుల వ్యవస్థను కొందరు స్వార్థపరులే కృత్రిమంగా సృష్టించారని, ఆ కులదురహంకార వర్గాల దౌర్జన్యాలపై 170 యేళ్ల క్రితమే సమర శంఖం పూరించిన మహాత్మా ఫూలే సాగించిన పోరాటాల ఆధారంగా ఫూలే సినిమా వస్తుంటే, మనువాద వర్గాల అభ్యంతరాల కారణంగా సినిమా విడుదల వాయిదా పడిందని తెలిపారు. ఈ దేశంలోని మెజార్టీ వర్గాలపై జరిగిన దౌర్జన్యాల గురించి ప్రస్తావిస్తే, మా మనోభావాలు దెబ్బతింటున్నాయంటూ దబాయిస్తున్నారని ఆరోపించారు. మెజారిటీ వర్గాల మనోభావాలను సైతం అధికారులు పట్టించుకోవాలని, జరిగిన చరిత్ర విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియాలి, మెజార్టీ వర్గాలకు సామాజిక న్యాయం దక్కాలని డిమాండ్ చేశారు. కుల దురహంకారుల అభ్యంతరాలను సెన్సార్ బోర్డు పట్టించుకోరాదని, ఎలాంటి కత్తిరింపులు లేకుండా యధాతథంగా సినిమాను విడుదల చేయాలని కోరారు. ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల అంజయ్య, రిటైర్డు ఎంఇవో శ్రీరామోజు కొండయ్య, వేముల అశోక్, కొండ శంకరయ్య, కర్నాల మధు, కొండపాక ప్రభాకర్, చుంచు సాగర్, రవీందర్, చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 23 (మనం న్యూస్):**కన్నపు దొంగతనాలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన, అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు దొంగలను కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ కథనం మేరకు గత సంవత్సరం జులై నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి 2లక్షల25వేల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. అదేవిధంగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ రోడ్డు, పివిఆర్ గార్డెన్స్ సమీపంలో కె.రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు హీరో హోండా మోటార్ సైకిల్ను అపహరణకు గురైంది. ఈ ఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ, ట్రైనింగ్ ఐపీఎస్ వసుంధర మార్గదర్శకత్వంలో విచారణ ముమ్మరంగా సాగింది. దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్ (29), విక్రమ్, హత్రు సింగ్ (41), జితేన్ గా పోలీసులు గుర్తించారు. వీరిపై కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేశారు. ఈ ఘటనల్లో ప్రధాన నిందితుడైన ప్రదీప్ను గత మార్చి నెలలో అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మరో నిందితుడైన హత్రుసింగ్ (41)మధ్యప్రదేశ్లోని ధార్ జిల్లా నరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి మంగళవారం అతడిని అరెస్టు చేసి కరీంనగర్కు తీసుకువచ్చారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. కాగా, మరో ఇద్దరు నిందితులు విక్రమ్, ప్రదీప్ ఇంకా పరారీలో ఉన్నారని, వారిని పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తితో పాటు సిబ్బంది శ్రీనాథ్, అబ్దుల్ ఖదీర్, షరీఫ్, సాంబరెడ్డి, దేవేందర్ లను రూరల్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళి



**మందమర్రి, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** జమ్మూ కశ్మీర్లోని పహల్గాం సమీప బైసరీన్ వ్యాలీలో నిన్న పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, ఈ దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినందుకు సంఘీభావంగా బుధవారం సాయంత్రం మందమర్రి మార్కెట్లో అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్లతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.క్యాండిల్ ర్యాలీలో పలువురు పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ సహించకూడదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**నవాబుపేట, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ఉపాధి హామీ పనులను బుధవారం డిఆర్డిఓ ఆఫీసర్ ముసాయిదా బేగం, ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీవో జ్యోతి, కలిసి నవాబుపేట, రుద్రారం లో జరుగుతున్న పనులను సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కూలి పని కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నమని. మండల పరిధిలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఉపాధి కూలీలతో డి ఆర్ డి ఓ ఆఫీసర్ ముసాయిదా బేగం,నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 46 మంది ఉపాధి కూలీలు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న పని దినాల లక్ష్యం అధికమించే దిశగా అధికారులు సాగుతున్నామని తెలిపారు.

**వలసలు వెళ్లకుండా..**

వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా స్థానికంగా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కూలి పనులు కల్పించడానికి ప్రతి ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో ఉపయోగకరమైన పనులను గుర్తించడంతో పాటు నిర్దేశిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు పూర్తిస్థాయి పని దినాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నవాబుపేట ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కూలి పని కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయం- అంతర్జాతీయం



# చైనాపై సుంకాలు తగ్గుతాయి: ట్రంప్

**వాషింగ్టన్,ఏప్రిల్ 23:** చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ, అవి సున్నా మాత్రం కావని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం 145 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులపై టారిఫ్లను 245 శాతం పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించడంతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. కాగా ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ సున్నా మాత్రం కావని అన్నారు. భవిష్యత్తులో చైనాతో జరగనున్న చర్చల్లో బీజింగ్తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు. అయితే దశాబ్దాల అమెరికా వాణిజ్య విధానాన్ని దెబ్బతీసినందుకు గాను చైనా తమతో ఏదైనా ఒక ఒప్పందానికి తప్పక అంగీకారం తెలపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము చైనాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు సజావుగానే జరుగుతున్నాయని.. ఎందుకంటే ప్రతి దేశం అమెరికా మార్కెట్లో ఉండాలని కోరుకుంటుందన్నారు. ఆ దేశంతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎదురుచూస్తున్నామన్నారు. కాగా చైనాపై విధించిన సుంకాల్లో తగ్గింపులు ఉండొచ్చని ఇప్పటికే ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ దేశాలపై సుంకాల విధింపులో భాగంగా వాణిజ్యదేశాలతో పాటు ట్రంప్ చైనా పైనా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా గతంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలను విధించిన చైనా.. తాజాగా వాటిని 125 శాతానికి పెంచింది. అంతేకాకుండా అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను ఆదేశించడంతోపాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది. దీంతో ఆగ్రహించిన అగ్రరాజ్యం చైనా ఎగుమతులపై ఏకంగా 245 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. కాగా ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, ఈ చర్యలు దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని చైనా పేర్కొంది.


# ఉగ్రదాడి నుంచి త్రుటిలో తప్పించుకున్న కేరళ జడ్జిలు, ఎమ్మెల్యేలు



**త్రివేంద్రం, ఏప్రిల్ 23:** జమ్మూ కశ్మీర్ పర్యటనకు వెళ్లిన కేరళ హైకోర్టు న్యాయవాదులు, ఎమ్మెల్యేలు పహల్గాంలో ఉగ్రదాడుల నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. జమ్మూ కశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమం ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ దాడిలో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గాయాలతో బయటపడ్డారు. పర్యటన నిమిత్తం జమ్మూ కశ్మీర్కు వెళ్లిన కేరళ హైకోర్టు న్యాయవాదులు, ఎమ్మెల్యేలు ముష్కరుల దాడి నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. ఈమేరకు కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం వివరాలు వెల్లడించింది.''జమ్మూ కశ్మీర్ పర్యటనకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కే నరేంద్రన్, జస్టిస్ పీజీ అజిత్ కుమార్, జస్టిస్ జి.గిరీష్.. ఎమ్మెల్యేలు ముకేశ్, కేపీఏ మజీద్, టి. సిద్ధిక్, కె.అన్సాలన్ వెళ్లారు. ఉగ్రవాదుల దాడి నుంచి వీరు త్రుటిలో తప్పించుకున్నారు. ప్రస్తుతం శ్రీనగర్లో వీరంతా సురక్షితంగా ఉన్నారు. జమ్మూ కశ్మీర్లో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం'' అని ఓ ప్రకటనలో పేర్కొంది. ''ఈ ఘటనపై సీఎం పినరయి విజయన్ విచారంవ్యక్తంచేశారు. ఎర్నాంకులమ్కు చెందిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. అతడి కుటుంబసభ్యులను జాగ్రత్తగా ఇంటికి చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తామని సీఎం తెలిపారు'' అని సీఎంవో తెలిపింది. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో కొచ్చిలోని ఎడపల్లికి చెందిన ఎన్. రామచంద్రన్ ప్రాణాలు కోల్పోయారు. కాగా.. పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు పురుషులే లక్ష్యంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఈ దాడిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. ఈ దాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. వీరందరూ జమ్మూకశ్మీర్ కేంద్రంగా పనిచేసే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'లో సభ్యులుగా తేలింది. వీరిని పట్టుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

# ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక చర్చలకు సిద్ధం

**మాస్కో, ఏప్రిల్ 23 :** ఉక్రెయిన్తో ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా ఆయన ఇలాంటి ప్రతిపాదన చేయడం గమనార్హం. శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పుతిన్.. రష్యా దేశ అధికారిక వార్తా ఛానల్లో ఈ మేరకు చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పరోక్షంగా స్పందించారు. పౌరులపై దాడులు ఆపేలా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎలాంటి చర్చలకైనా సిద్ధమని చెప్పారు.



**లండన్‌లో చర్చలు..**

యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉక్రెయిన్, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా అధికారులు బుధవారం లండన్లో చర్చలు జరపనున్నారు. ఈ వ్యవహారంలో ట్రంప్ సర్కారు జోక్యాన్ని కొనసాగించాలా వద్దా అన్నది నిర్ణయించడంలో ఈ భేటీ కీలకం కానుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పష్టంచేశారు. ఒకవైపు శాంతి చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ మరోవైపు రష్యా-ఉక్రెయిన్లు మాత్రం దాడులను చేసుకుంటూనే ఉన్నాయి. ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన రష్యా, దానిని అమలు చేయలేదు. తాజాగా ఉక్రెయిన్లోని ఒడెసా, జపోరిజియా నగరాలపై డ్రోన్లు, గ్లైడ్ బాంబులతో విరుచుకుపడింది. ఇందులో ఒక వృద్ధురాలు ప్రాణాలు కోల్పోగా.. నలుగురు చిన్నారులు సహా 27 మంది గాయపడ్డారు. యుద్ధం ముగించేందుకు జరిపే శాంతి చర్చలు తక్షణ ఫలితాలను ఇచ్చే అవకాశం లేదని రష్యా అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు. పౌర వసతులపై దాడులను ఆపాలన్న జెలెన్స్కీ ప్రతిపాదనపై చర్చలకు ప్రణాళికేదీ తమ వద్ద లేదన్నారు.

**వారంలో యుద్ధం ఆగిపోతుంది: ట్రంప్**

మరోవైపు ఉక్రెయిన్, రష్యాల మధ్య ఈ వారంలో శాంతి ఒప్పందం కుదిరి, యుద్ధం ఆగే అవకాశాలున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో పోస్టు చేశారు. ఈ రెండు దేశాలు తమతో కలిసి భారీగా వ్యాపారం చేయబోతున్నాయన్నారు. శాంతి ఒప్పందంపై చర్చించడానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్ ఈ వారం రష్యాలో పర్యటించనున్నారు.

# దేశీయ హెచ్‌పీవీ పరీక్ష కిట్లు: కేంద్రం




**ఢిల్లీ,ఏప్రిల్ 23:** సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం దేశీయంగా అభివృద్ధి చేసిన హెచ్పీవీ పరీక్ష కిట్లు విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం బుధవారం వెల్లడించింది. ఈ మేరకు ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ''90 శాతానికిపైగా సర్వైకల్ క్యాన్సర్ కేసులు 'హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్పీవీ'కు సంబంధించినవే. అందుబాటు ధరలో టీకాలు, పరీక్షలు, చికిత్స అనేది జాతీయ బాధ్యత. ప్రజలకు సరసమైన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు చికిత్స అందించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రైవేట్ రంగ సంస్థలు ముందుకు రావాలి. ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో ప్రజలకు సామూహిక వైద్య పరీక్షలు చేయడం మరింత సులభతరం అవుతుంది.హెచ్పీవీ కిట్లతో పరీక్షలు నిర్వహించి ఫలితాలను తెలియజేయాలి'' అని వ్యాఖ్యానించారు. కొందరు భారతీయ మహిళల్లో సాధారణంగా సర్వైకల్ క్యాన్సర్ ఉన్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మహిళలు ఈ కిట్లను ఉపయోగించుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరు సర్వైకల్ క్యాన్సర్తో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సర్వైకల్ క్యాన్సర్ మరణాల్లో 25 శాతం మంది భారతీయ మహిళలే ఉన్నారు. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# మున్సిపల్ దుకాణలకు ముగిసిన వేలం పాట



- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక, ఏప్రిల్ 23, మనం న్యూస్:** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు దుకాణాల నిర్వహణకు గాను ఇచ్చిన ప్రకటన అనుసారం బుధవారం రోజున పలు దుకాణాలకు వేలం పాట నిర్వహించడం జరిగిందని దుబ్బాక మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం నిర్వహించిన వేలంపాటలో పోచమ్మ ఆలయం వద్ద గడువు ముగిసిన ఐదు దుకాణాలకు, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద గల దుకాణాలలో ఆరు దుకాణాలకు, డబుల్ బెడ్ రూమ్ ల వద్ద గల నాలుగు దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేలంలో పోచమ్మ ఆలయం వద్ద గల షాపు నెంబ ర్ 7కు ఇద్దరు వేలంలో పాల్గొనా రూ.12500ల నెలసరి అద్దెకు మహమ్మద్ నజీర్ అధిక పాట పాడి దక్కించుకున్నాడని, షాపు నెంబర్ 14 కు ఇద్దరు పాల్గొనగా గంట రాజు రూ. 7500లకు, షాపు నెంబర్ 17కు ఐదుగురు వ్యక్తులు వేలంలో పాల్గొనగా సోమ వినయ్ రూ. 9300లకు అధిక వేలంపాట పాడి దక్కించుకున్నారని తెలిపారు. అదేవిధంగా పోచమ్మ గుడి వద్ద గల షాపు నెంబర్ 4కు, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద గల షాపు నెంబర్ 8కి ఒకే దరఖాస్తు రావడంతో వేలం వాయిదా వేసినట్లు తెలిపారు. కాగా మరిన్ని దుకాణాలకు ఎలాంటి దరఖాస్తులు రానందున ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని, తదుపరి వారి ఆదేశానుసారం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.


# పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- **రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**




**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గంలో పొగాకు పంట సాగు చేసుకున్న రైతాంగం ఈ ఏడాది అధికంగా ఉన్నారని, గతంలో ఆశించిన స్థాయిలో మద్దత్తు ధర ఉండటం తో కంపెనీ ప్రతినిధులు మాటలు విని మరోసారి ధర ఉంటుందనే ఆశతో వందలాది మంది రైతులు పొగాకు సాగు చేశారని తీరా కంపెనీ యజమానులు రేటు తగ్గించడం వల్ల తీవ్ర ఆందోళనలో ఉన్నారని తక్షణమే రైతులకు న్యాయం చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు.. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల నాయకులు నరసింహతో కలిసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో దాదాపు 60 శాతం మంది రైతులు అత్యధికంగా ఈ ఏడాది పొగాకు పంట సాగు చేశారని అనేక కష్టనష్టాలకు ఓర్చి పంట పెట్టుబడి పెట్టి పంట సాగు చేశారని తీరా పంట చేతికి వచ్చిన తర్వాత పొగాకు కంపెనీ యజమానులు గతంలో కంటే రేటు అతి తక్కువగా తగ్గించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని తక్షణమే జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై స్పందించాలన్నారు.. నందికొట్కూరు నియోజకవర్గం లో ఉన్న ప్రైవేటు పొగాకు కంపెనీ యజమానులు రేటు ఎలా నిర్ణయిస్తున్నారో తెలియడం లేదన్నారు.. అందులో భాగంగానే నేడు రైతులు పొగాకును మంటలో కలిపి వేసే పరిస్థితి వచ్చింది అన్నారు ఇలానే కొనసాగితే రైతాంగం ఆత్మహత్యలే శరణ్యం అంటూ రోడ్డు మీదకు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే అన్ని రకాల పెట్టుబడి వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు కావున మద్దతు ధర ఇప్పించి రైతాంగ నాదుకోవాలన్నారు.లేని పక్షంలో రైతాంగానికి మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాల అనుమతులను రద్దు చేయాలి




- **రైతు సంఘం అధ్యక్షుడు పుల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ సిపిఎం డిమాండ్**

**మహానంది, ఏప్రిల్23 (మనంన్యూస్):** మహానంది మండలం గోపవరం గ్రామంలోని భైరవాణి చెరువులో రైల్వే కాంట్రాక్టర్ కి మట్టి తోలకానికి ఇచ్చిన అనుమతులను రద్దుచేసి, చెరువును కాపాడాలని రైతు సంఘం నాయకులు పుల్లయ్య యాదవ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో రైతులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ గుంటూరు నుంచి గుంతకల్లు రైల్వే డబ్లింగ్ పనుల్లో భాగంగా ఆర్ఎస్ గాజులపల్లె రైల్వేస్టేషన్,నంద్యాల వద్ద పనులకు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి దాదాపు 40 ఎకరాల మట్టిని తరలించేందుకు ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం దారుణమని తెలిపారు. గ్రామ ప్రజల తెలియపరచకుండా, గ్రామ సభ నిర్వహించకుండా, రైల్వే కాంట్రాక్టర్ కి అనుమతులు ఎలా ఇస్తారన్నారు. ఒక వ్యక్తికి సేవ చేస్తున్నారా, సమాజ సేవ చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇటీవల లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన, ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. భైరవాణి చెరువులోని పోషక విలువలు కలిగిన ఒండుమట్టిని పొలాలకు వాడుకోవడం ద్వారా, పంటలు బాగా పండుతే రైతులు బాగుపడతారని, రైతులు బాగుపడేది మీకు ఇష్టం లేదా అని అధికారులను ప్రశ్నించారు. చెరువులో నీరు నిండుకుండలా ఉందని, ఆ నీటిని బయటికి తోలి రైల్వే కాంట్రాక్టర్ మట్టిని తొలేందుకు ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు.రైల్వే కాంట్రాక్టర్ కు పర్మిషన్ ఇవ్వడం వల్ల గ్రామంలో పశువులకు తాగడానికి నీరు కూడా ఉండదని,బోరు బావుల్లో ఉండే నీరు అడుగంటిపోయి, అరటి తోట రైతుల బోర్లకు, బోరింగ్ లకు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.మట్టి తరలింపు కోసం రైల్వే అధికారులు చెరువులో ఉన్న నీటిని బయటికి తరలిస్తే, రైతుల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ సుధాకర్, రైతు సంఘం నాయకులు ముల్లా జమాల్ బాషా, న్యాయమూర్తి పోల్ రాజు యాదవ్, గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో వికసించిన విద్యా కుసుమం

- **560 మార్కులతో మండలం టాపర్ గా నిలిచిన పెండేకల్ ఆర్ ఎస్ విద్యార్థిని..సి శిల్పా**



తుగ్గలి, ఏప్రిల్ 23( మనం న్యూస్ ): తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ స్టేషన్ లో స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల టెన్త్ ఫలితాలలో పెండేకల్ గ్రామానికి చెందిన చిప్పోలు నాగరాజు,చిప్పోలు సుజాత ల చిన్న కుమార్తె చిప్పోలు శిల్ప పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి పాఠశాల మండలం టాపర్ గా నిలిచింది.అదే విధంగా తుగ్గలి మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీగా శిల్పా నిలవడంతో ఉపాధ్యాయులు,శిల్పా కుటుంబ సభ్యులు వారి తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## టెన్త్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన తుగ్గలి హై స్కూల్ విద్యార్థులు



**తుగ్గలి,ఏప్రిల్ 23( మనం న్యూస్):** మండల పరిధిలోని తుగ్గలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ ఫలితాలలో విద్యార్థులు 68 మంది పరీక్ష రాయిగా 32మంది పాసయ్యారని,టెన్త్ లో 47 శాతం ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు బాబురావు తెలిపారు.541 మార్కులతో ఎస్. ఆయేషా సిద్ధిఖా ప్రథమ స్థానం నిలిచింది.471 మార్కులతో మన్సూర్ వాలి ద్వితీయ స్థానం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఈ ఫలితాల పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.


## పది పరీక్షల విజేతలు

- **మండల టాపర్ వి. సంజన**




మంత్రాలయం, ఏప్రిల్ 23 మనం న్యూస్ ) : పదవ తరగతి ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. అందులో మంత్రాలయం మండల టాపర్ గా శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు. శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థిని వైష్ణవ సంజన,జంగం రష్మిత 600 మార్కులకు గాను 586 సాదించి మండల టాపర్ గా నిలిచారు. మాధవరం సైన్ట్ థామస్ మార్థోమ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థి యంపి సురేష్ మండలంలో 581 మార్కులను సాధించి రెండో ర్యాంకు సాధించాడు. అలాగే మంత్రాలయం శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు గురుప్రసన్న, పేట మల్లికార్జున గౌడ్, కురువ జయరాముడు 580 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాదించారు.అలాగే మంత్రాలయం పరిమళ హైస్కూల్ విద్యార్థిని గొల్ల అంజలి 563,రచ్చుమర్రి మోడల్ స్కూల్ విద్యార్థిని తలారి గీతాంజలి 544,చిలకలడోణ కెజిబివి హైస్కూల్ విద్యార్థిని జి పూజిత 533,మంత్రాలయం జెడ్పీ పాఠశాల విద్యార్థిని భానుమతి 531,విద్యానగర్ ఎస్ ఎంకె హైస్కూల్ విద్యార్థిని త్రివేణి 524,తుంగభద్ర జెడ్పీ పాఠశాలల విద్యార్థి బోయ జశ్వంత్ 523, మాధవరం జెడ్పీ పాఠశాల విద్యార్థి హర్శితారెడ్డి 523,మంత్రాలయం జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎర్రగుడి సొహెల్ 478,చిలకలడోణ జెడ్పీ పాఠశాల జి మహాలక్ష్మి 475,సూగూరు జెడ్పీ పాఠశాల విద్యార్థిని కె. నవిత 459 మార్కులు సాధించి మండలంలో విజయ భేరి మోగించారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

## మండల టాపర్ మహమ్మద్ యాసిన్ కు శుభాకాంక్షలు తెలిపిన బి. లక్ష్మిరెడ్డి




**కౌతాళం,ఏప్రిల్ 23 (మనం న్యూస్)** : ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో కౌతాళం మండలంలోని జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాల బదినేహాల్ నందు చదువుతున్న విద్యార్థి ఎం మహమ్మద్ యాసీన్566/600మార్కులు సాధించి కౌతాళం మండలం టాపర్ గా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హ రినాథ రావుకు ఇందుకు కృషి చేసిన ఉపాధ్యా యుని ఉపాధ్యాయులను ప్రత్యే కంగా శుభాకాంక్షలు తెలిసిన బదినే హాల్ వైసీపీ సీనియర్ నాయ కులు లక్ష్మిరెడ్డి అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఎన్.ఆర్.పేట శ్రీలక్ష్మి విద్యార్థుల ప్రభంజనం



**కర్నూలు ఏప్రిల్ 23 (మనం న్యూస్)** స్థానిక ఎన్.ఆర్.పేట శ్రీలక్ష్మి పాఠశాల విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభచాటారు. బుధవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో 1) ఇల్లూరు బ్రాహ్మిణి - 592/600 (2521105433) 2) 2. సి కార్తిక. 592/600 (2521105453) 3..కె లక్ష్మి 592/600 (2521106119) 4 - ఐ మాన్ రాబి 590/600 (2521106437), 100 మంది విద్యార్థులకు500 పైగా మార్కులు సాధించి టాపర్స్ నిలిచారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అత్యు త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రభంజనం సాధించడానికి సహక రించిన ఉపాధ్యాయులను, ప్రోత్స హించిన తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు

- **కేజీబీవీ ప్రిన్సిపల్ షాహిన్**





**తుగ్గలి, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** పది ఫలితాల్లో మండల కేంద్రమైన తుగ్గలిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 92శాతం ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ షాహిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 38 మంది పరీక్ష రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించారని, ఈఏ నాగరత్న510 మార్కులు, ఆర్ స్రవంతి 508 మార్కులు,సి. శైలజ496 మార్కులు సాధించారని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు ఈ ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## జమ్ము కాశ్మీర్ లో ఉగ్రదాడిని ఖండిస్తూ తుగ్గలి లో ర్యాలీ



**తుగ్గలి, ఏప్రిల్ 23( మనం న్యూస్):** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ మండల కేంద్రమైన తుగ్గలిలో గురువారం వాల్మీకి సర్కిల్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి,మరణించిన వారికి ఆత్మ శాంతి కలగాలని వారు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, బెస్త కృష్ణయ్య, లక్ష్మణ్ స్వామి నాయుడు, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, ఆకుల వీరాంజనేయులు, ఈశ్వరప్ప,చెన్నకేశవ నాయుడు, వీవీ నాయుడు,కిషోర్,సమీర్ భాష,మోహన్,శ్రీకాంత్,పవన్ కుమార్, జనార్దన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడికి నిరసనగా నేడు ర్యాలీ




**బేతంచేర్ల, ఏప్రిల్ 23(మనంన్యూస్):** పట్టణంలో వికాస నిలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హిందూ పరిరక్షణ వేదిక హుస్సేన్ రెడ్డి నాగరాజు రామ్మూర్తి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా నేడు సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారి శాల నుండి పట్టణ పురవీధుల గుండా పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించడం జరుగుతుంది హిందువులపై ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శన కార్యక్రమం ఉంటుంది హిందూ బంధువులు కుల మతాలకు అతీతంగా అందరూ తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నాగమోహన్ శ్రీనివాసులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను జె హారిక, 584 మార్కులు సాధించి ఏపీ మోడల్ స్కూల్ టాపర్ గా నిలిచిందని, అదేవిధంగా ఏ విష్ణు 576 మార్కులు, సాధించారని, బిబి అప్సనా 575 మార్కులు సాధించినట్లు, సి సువర్ణ 572 మార్కులు సాధించినట్లు, ఎస్ హానిక, 570 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి రమేష్, అభినందనలు తెలియజేశారు, మొత్తం విద్యార్థులు 82.41% పాస్ అయినట్లు ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## సంచార చికిత్సను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి



**తుగ్గలి, ఏప్రిల్ 23(మనం న్యూస్ ):** తుగ్గలి మండలం, పగిడిరాయి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్న చిన్న జొన్నగిరి గ్రామంలో జరగుతున్న సంచార చికిత్స కార్యక్రమన్ని గురువారం జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ షుగర్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణంతకరమైన మారగలదని,మంచి ఆరోగ్య జీవనశైలితో మధుమేహం వ్యాధికి అడ్డకట్ట వేయవచ్చునని అయన పేర్కొన్నారు.బలహీనత, అలసట, అధిక దాహం,ఆకలి,అతి మూత్రవిసర్జన, చూపు మసకబారటం,బరువు తగ్గటం మొదలైన లక్షణాలు ఉంటే మధుమోహంగా అనుమానించవచ్చని,రక్త పరీక్ష నిర్ధారణ చేసుకొని దీర్ఘకాలిక చికిత్స తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యుధికారులు డాక్టర్.మిన్హాజ్ పాషా,సామజిక ఆరోగ్య అధికారి గంగ సింధు,ఆరోగ్య కార్యకర్త పద్మావతి,ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్టనిస్ట్ ఖాళీల్ పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో సర్వేపల్లి మార్కుల సునామీ



**కర్నూలు ఏప్రిల్ 23 (మనం న్యూస్) :** స్థానిక కృష్ణానగర్ లోని సర్వేపల్లి విద్యానిలయం 10వ తరగతి ఫలితాలలో విజయదుందుభి మ్రోగించింది. ఎస్.సమీన్ -592, ఎస్.అఫీఫాతసీన్-578, సి. కృష్ణ-571 మార్కులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. యాభై శాతం పైగా విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు. పాఠశాల డైరెక్టర్ మరియు కరెస్పాండెంట్ పి.శేషన్న , ప్రధానోపాధ్యాయురాలు కె.పి. అరుణశ్రీ , అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ పి. దీక్షిత్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ విజయానికి తోడ్పడిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియచేశారు. పి. శేషన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారి భవితకు ఈ ఫలితాలు ఎంతో ఉపయోగడుతాయని, విద్యార్థులు ఇంకా కృషిచేసి ఉన్నత విద్యల్లో రాణించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తెలియచేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయబృందానికి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతాభినందనలు తెలియచేశారు. చివరగా విద్యార్థులు బాణాసంచాతో వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నందు మామిడి, నిమ్మ, సీతాఫలం, దానిమ్మ, సపోటా, జామ, కొబ్బరి, నేరడు, అంజీర, రేపు, వీటిపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది,

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో గోపికృష్ణ అధ్యక్షత వహించి కన్వర్జెన్స్ డిపార్ట్మెంట్ తో సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ సమావేశంలో హార్టికల్చర్ ఆఫీసర్ తేజస్విని, కోర్స్ డైరెక్టర్ ఇమ్మానియేల్, ప్లాంటేషన్ సూపర్వైజర్ రవి, ఏపీఓ రేష్మ, ఏటీఎం అంబమ్మా, బీసీ నజీర్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్ అసిస్టెంట్స్, ఆర్టికల్చర్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, పాల్గొని సాగు చేసే విధానంపై అవగాహన కల్పించడం జరిగినది, ఈ అవగాహనలో రైతులకు, ఒక ఎకరా నుంచి 5 ఎకరాలు, ఉండే రైతులందరూ పైన కనబరిచిన పంటలలో ఏ పంటైనా సరే వేసుకోవచ్చునని అదేవిధంగా మల్లె, గులాబీ, పూల తోటలు, మునగ 0.25 నుంచి ఎకరా వరకు వేసుకోవచ్చునని, పండ్ల తోటల పెంపకం గురించి రైతులకు మంచి అవగాహన ఇచ్చి మంచి పంటలు పండించే విధంగా చూడాలని వారు సూచించారు.

## టెన్త్ ఫలితాల్లో హాస్టల్ విద్యార్థులు విజయభేరి



**తుగ్గలి, ఏప్రిల్ 23( మనం న్యూస్ ):** టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ బాలుర వసతిగృహం నుంచి నుంచి 22 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 22 మంది విద్యార్థులు 100 శాతం విజయభేరి మోగించారని జొన్నగిరి ప్రభుత్వ బాలుర సంక్షేమ అధికారి డి.రమేష్ తెలిపారు. 519 మార్కులతో శివప్రసాద నాయక్, 462మార్కులతో యం.ప్రవీణ్,422 మార్కులతో ఆర్,సంతోష్ నాయక్,ఆర్.భరత నాయక్ లు టాపర్లుగా నిలిచారు. 22మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను డి. రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా డి.రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, టీచింగ్ వంటి చర్యల వల్లనే ఈ స్థాయి ఫలితాలను సాధిస్తున్నట్లు అయన వెల్లడించారు.క్రమశిక్షణతో కూడిన విద్య,పటిష్ఠమైన పాఠ్య ప్రణాళిక, అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. జొన్నగిరి ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహము సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు ఈ ఫలితాలు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో 566 మార్కులు సాధించిన మేఘన



**బేతంచేర్ల, ఏప్రిల్ 23(మనంన్యూస్):** మండలపరిదిలో గోరు మాను కొండ తాండ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో 96 మంది పరీక్ష రాయగా 87 మంది పాసయ్యారు కాగా 9 మంది ఫెయిలయ్యారు స్కూల్ టాపర్ గా అనిమిగాళ్ల మేఘన 566 మార్కులు సాధించి పాఠశాల ప్రథమంగా నిలిచింది మేఘన శంకరాపురం పంచాయతీలోని బైనపల్లి గ్రామం చల్లా కావేరి భార్గవి 554 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది 553 మార్కులతో పాపసాని భూమిక బేతంచర్ల మీర్జాపురం సౌజన్య శంకరాపురం గ్రామం 553 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు గడచిన విద్యా సంవత్సరంలో పోలిస్తే ఈ సంవత్సరం గణనీయమైన ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపల్ తుపాకుల మరియదాసు ఒక ప్రకటనలో తెలిపారు తెలుగులో 98 శాతం రాగా అటు ఇటు హిందీలో ఇంగ్లీషులో 100% పాస్ అయ్యారు గణితంలో 97% సైన్స్ లో 94 శాతం సోషల్ లో 97% గా పాఠశాల అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.

## రైలు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**మహానంది, ఏప్రిల్ 23 (మనం న్యూస్):** ప్రమాద వశాత్తు రైలు ప్రమాదంలో వ్యక్తి గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. బుధవారం మహానంది మండలం, గాజులపల్లి ఆర్ ఎస్ గ్రామ సమీపంలో కొలిమిగుండ్ల మండలానికి చెందిన వ్యక్తి ప్రమాద వశాత్తు రైలు కింద పడినట్లు తెలిసింది. ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు 108 వాహనం లో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నల్లబ్యాడ్జీలతో ప్లేయర్స్



ఐపీఎల్ 2025 సీజన్లో ఉప్పల్ మైదానం వేదికగా ఇవాళ సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో బాధిత కుటుంబాలకు బీసీసీఐ సంఘీభావం తెలపనుంది. ఇందులోభాగంగా ఎస్ఆర్హెచ్, ముంబయి ఆటగాళ్లు నల్ల బ్యాడ్జ్‌తో బరిలోకి దిగనున్నారు. వీరితోపాటు అంపైర్లు ధరించనున్నారు. ఈ మ్యాచ్లో చీర్ లీడర్స్కు అనుమతి లేదు. ఒక నిమిషం పాటు ప్రేక్షకులతోపాటు అందరూ మౌనం పాటించాయి. 2019లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురుకాగా.. అప్పుడు కూడా 12వ సీజన్ ప్రారంభోత్సవాలను బీసీసీఐ నిర్వహించలేదు. అందుకు బదులుగా నిర్వహణకు ఖర్చు పెడదామనుకున్న డబ్బును బాధిత కుటుంబాల సంక్షేమం కోసం కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉగ్రదాడిపై భారత్‌కు మాజీ, ప్రస్తుత క్రికెటర్లు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తాజాగా సోషల్ మీడియా వేదికగా విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్య బాధితులకు మద్దతుగా నిలిచారు.



IPL-2025



## ఇది ఏ రకమైన యుద్ధం..

కశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచం ఖండిస్తోంది. పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ముష్కరులను వదిలేయొద్దని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత క్రికెటర్లు పలువురు ఇప్పటికే ఎక్స్ వేదికగా పహల్గామ్ దాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. పేసర్ మహ్మద్ సిరాజ్ సైతం తన ఆవేదనను పంచుకున్నాడు. ఇది అసలు ఏరకమైన యుద్ధం. మనుషుల ప్రాణాలకు విలువన్నదే లేకుండా పోయింది అంటూ స్పీడ్‌స్టర్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

## పాకిస్థాన్‌తో క్రికెట్ అసలే వద్దు.. బీసీసీఐకి లేఖ రాసిన క్రికెటర్

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడినేపథ్యంలో ఆర్సీబీ మాజీ క్రికెటర్ శ్రీవత్స్ గోస్వామి ఇండో-పాక్ క్రికెట్ అంశంపై స్పందించారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలను నిలిపివేయాలని అతను కోరాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐకి లేఖ రాశారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓ లెటర్‌ను అతను పోస్టు చేశాడు. ఇక పాక్‌తో క్రికెట్ ఆడవద్దు అంటూ పేర్కొన్నాడు. పెహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులకు లష్కరే తోయిబాతో లింకున్న అనుబంధ సంస్థకు సంబంధం ఉన్న నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత క్రికెటర్లు ఆడకూడదని పేర్కొన్నాడు.పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, దీని వల్లే తాను పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడవద్దు అని కోరుతున్నట్లు చెప్పాడు. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు ఇండియా ఆ దేశానికి వెళ్లలేదు. తటస్థ వేదికపై మ్యాచ్‌లను ఇండియా ఆడింది. క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టవద్దు అని, వాటికి అతీతంగా చూడాలని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేశారని, పాక్‌లో ఆడేందకు ప్రభుత్వం కానీ బీసీసీఐ కానీ వ్యతిరేకించినప్పుడు గగ్గోలు చేశారని క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు. అమాయకులను చంపడం పాకిస్థాన్‌కు జాతీయ క్రీడగా మారిందని ఆరోపించారు. 2012-13 నుంచి పాకిస్థాన్‌తో ఇండియా ద్వైపాక్షిక క్రికెట్ నిర్వహించడంలేదు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్నా.. భారత జట్టు మాత్రం పాక్‌లో ఆడలేదు. అయితే కొన్ని రోజుల క్రితమే పెహల్గామ్ వెళ్లానని,ఆ సమయంలో కశ్మర్ లోయలో మళ్లీ శాంతి వికసించినట్లు ఆలోచనలు వచ్చాయన్నారు. కానీ అంతలోనే అక్కడ రక్తపాతం సృష్టించడం ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇలాంటి ఘటనలో మనుషుల్ని మార్చేస్తాయని, ఎన్నిసార్లు సైలెంట్‌గా ఉండాలన్న ఆలోచనలు వస్తాయన్నారు. మనవాళ్లు చస్తుంటే క్రీడలా.. ఇక ముందు ఇలాంటివి వద్దు అని శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు.

## చీకటి రోజు.. నరకంగా భూతల స్వర్గం: పహల్గాం ఉగ్రదాడిపై సినీ ప్రముఖులు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం ఉగ్రవాదులు తెగబడ్డారు. ప్రకతి అందాలను చూసి పరవశిస్తోన్న వారిపై పాశవికంగా దాడి చేసి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ పెనువిషాదంపై సినీప్రముఖులు స్పందిస్తున్నారు. దాడిని ఖండిస్తూ మతులకు సంతాపం తెలుపుతున్నారు. దీనిపై వీడియో చేస్తూ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కన్నీరు పెట్టుకున్నారు. ఇది మాటలకు అందని విషాదమన్నారు. ఇది క్షమించరాని చర్య అని చిరంజీవి పోస్ట్ పెట్టారు.



''పహల్గాం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా, బాధితుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా'' – కమల్‌హాసన్



'భూతల స్వర్గమైన కశ్మీర్.. నరకంగా మారుతోంది. అమాయక ప్రజలు లక్ష్యంగా మారుతున్నారు. ఒక్క అమాయకుడిని చంపడం.. మొత్తం ప్రపంచాన్నే హత్యచేయడంతో సమానం'' – సల్మాన్‌ఖాన్



''అదో చీకటి రోజు. పహల్గాం ఘటన కలిచివేస్తోంది. అలాంటి క్రూరత్వానికి వ్యతిరేకంగా పోరాడే శక్తి మనకు లభిస్తుందని ఆశిస్తున్నా. ఈ విషాదం నుంచి బాధిత కుటుంబాలు బయటపడాలని ప్రార్థిస్తున్నా'' – మహేశ్‌బాబు



28 మంది అమాయకులను బలిగొన్నదారుణమైన ఈ దాడి హదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా, వారి నష్టం తీర్చలేనిది. – చిరంజీవి



బాధితులను చూస్తుంటే నా హదయం బరువెక్కుతోంది. మతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా, శాంతి కోసం ప్రార్థిస్తున్నా – ఎన్టీఆర్

''పహల్గాం ఘటన విషయంలో ఉన్న కోపాన్ని, బాధను మాటల్లో చెప్పలేకపోతున్నా, బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా, మనమంతా ఒక్కటిగా నిలిచి, ఈ హేయమైన చర్యకు వ్యతిరేకంగా పోరాడదాం'' – షారుక్‌ఖాన్

పహల్గాం ఉగ్రదాడి గురించి తెలిసి దిగ్భ్రాంతి చెందాను. నా హదయం బరువెక్కింది. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అన్యాయం. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల వచ్చే కోపాన్ని అణచివేయలేకపోతున్నా, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా, మేమంతా మీ వెంట ఉన్నాం. ఈ బాధ నుంచి కోలుకునే ధైర్యాన్నివ్వాలని దేవుడిని వేడుకుంటున్నా – జాన్వీ కపూర్

## 'కల్కి 2' రిలీజ్ ఎప్పుడు?.. నాగ్ అశ్విన్ ఫన్నీ రిప్లై



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ'. గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల సునామీ సష్టించింది. దీంతో దీని సీక్వెల్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాగ్ అశ్విన్ 'కల్కి 2' రిలీజ్‌పై ఫన్నీ రిప్లై ఇచ్చారు.'కల్కి 2' ఎప్పుడు రిలీజ్ చేస్తారని అడగ్గా.. ''కల్కి'ని 3, 4 గ్రహాలు ఒకే వరుసలో ఉన్నప్పుడు విడుదల చేశాను. దాని సీక్వెల్‌ను 7, 8 గ్రహాలు ఒకే వరుసలోకి వచ్చినప్పుడు రిలీజ్ చేస్తా. వేచి ఉండండి' అని ఫన్నీగా స్పందించారు. ప్రస్తుతం ఆయన రిప్లై వైరల్‌గా మారింది. ఇక ఇటీవల కూడా ఆయన 'కల్కి 2'పై స్పందించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉన్నట్లు చెప్పారు. పార్ట్ 2లో ప్రభాస్ ఎక్కువసేపు స్క్రీన్‌పై కనిపిస్తారని.. ముఖ్యంగా భైరవ, కర్ణ యాంగిల్‌లోనే కథ సాగుందని తెలిపారు. రెండో భాగంలో వీరిద్దరి పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు.భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇందులో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు.

## ఇది మీ టర్నింగ్ పాయింట్ అవ్వొచ్చు: చిరంజీవి



అంతర్జాతీయ స్థాయిలో భారత్ను ఎంటర్టైన్మెంట్ హబ్గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వరల్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది. ముంబయిలో మే 1 నుంచి 4 వరకు జరగనుంది. అది ప్రతిభను నిరూపించుకునే వేదిక అని వేవ్స్ అడ్వైజరీ బోర్డులో సభ్యుడు, ప్రముఖ నటుడు చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు http://www.wavesindia.org/ లో రిజిస్ట్రేషన్ చేసుకుని, ఈవెంట్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు (World Audio Visual Entertainment Summit).''నేను మొగల్తూరు నుంచి భారీ ఆశలతో వచ్చానని మీలో చాలామందికి తెలుసు. నా నట ప్రయాణం కాలేజ్లో ప్రారంభమైంది. ఎలాగైనా సినిమాల్లోకి వెళ్లాలనేది నా కల. దాని కోసం ముందడుగేశా. 'వేవ్స్' మీకు ఫస్ట్ స్టెప్లాంటిది. మీ డ్రీమ్స్ నెరవేరేలా చేస్తుంది. మీ కెరీర్ టర్నింగ్ పాయింట్ కావొచ్చు'' అని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పలు రంగాల ప్రముఖులు పాల్గొననున్నారు. 'స్టార్టప్ బూత్ బుకింగ్ అండ్ ఇన్వెస్టిమెంట్ పిచ్ ఆపర్చూనిటీస్' విభాగంలో ఆసక్తిగల వారు తమ ఆయా రంగాల గురించి ఆలోచనలు పంచుకోవచ్చు. తమ ప్రొడకట్స్ గురించి చెప్పొచ్చు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.